సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శుక్రవారం 11-4-2025
పేజీలు: 15

# వచ్చే ఎన్నికలకు యూత్ కమిటీలే కీలకం




- **కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలి**
- **రాబోయేది జగనన్న ప్రభుత్వమే**
- **పార్టీ కోసం పనిచేసే వారికి ఈసారి పట్టాభిషేకమే**
- **యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**

**నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల నాటికి గ్రామస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో యువజన విభాగం కీలకం కావాలని నరసన్నపేట నియోజకవర్గం వైసిపి యువ నాయకులు , పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. గురువారం నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల యువజన విభాగం కమిటీల పరిచయ అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వ్యవహరించి యూత్ కమిటీలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుందని.. కానీ ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందన్న విషయాన్ని గ్రామ స్థాయిలో జనాలకు వివరించాల్సిన అవసరం యూత్ కమిటీ లా పైనే ఉందన్నారు. గతంలో జగనన్న ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని.. ఎన్నికలు ఎప్పుడు పెట్టిన రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని... ఈసారి పనిచేసే కార్యకర్తలకు పట్టం కట్టే విధంగా పాలన ఉండబోతుందని స్వయంగా జగనన్నే చెప్పారు అన్న విషయాన్ని గుర్తు చేశారు.

నియోజకవర్గం, మండల కమిటీలు అనుసంధానమై గ్రామ స్థాయిలో యువజన విభాగం ప్రతిష్ట పరిచేందుకు నడుం కట్టాలని, పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి యూత్ కమిటీ సభ్యులు పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల యూత్ కమిటీ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, సెక్రటరీలను , ఎగ్జిక్యూటివ్ సభ్యులను పరిచయం చేసుకొని , దుస్సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కమిటీ అధ్యక్షులు దండి జయప్రకాష్, నరసన్నపేట మండలం యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, జలుమూరు మండలం యూత్ కమిటీ అధ్యక్షులు జుత్తు నేతాజీ, పోలాకి మండలం యూత్ కమిటీ అధ్యక్షులు రెంటికోట త్రినాధ రావు, సారవకోట యూత్ కమిటీ అధ్యక్షులు కొండాల బాబురావు తోపాటు కమిటీ సభ్యులు అందరూ హాజరయ్యారు.

# ఫూలే, అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




8వ పేజీలో

## పినాకిల్ హాస్పటల్ అంతస్తుపై నుంచి దూకి

# నాగభూషణ్ ఆత్మహత్య



**ఆరిలోవ, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :** ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పినాకిల్ హాస్పిటల్ లో గురువారం ఉదయం కోరాడ నాగభూషణ్ అనే వ్యక్తి ఆసుపత్రి నాలుగవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... ఆనందపురం వేముల వలసకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, అగ్రికల్చర్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ కోరాడ నాగభూషణ్ ఈనెల 8వ తేదీన ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పినాకిల్ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఎడ్మిట్ అయ్యారు. రెండు నెలల క్రితం తన తల్లి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అయితే తన తల్లి లేకపోవడం తో పాటు గతంలో పార్టీ సస్పెండ్ చేయడంతో మనస్థాపం చెంది గురువారం ఉదయం తనతో పాటు ఉంటున్న కోనారి అప్పన్నకు కాఫీ తెమ్మని చెప్పి ఎవరూ లేని సమయంలో సుమారుగా ఏడున్నర గంటలకు తన ఉంటున్న గది కిటికీ తెరచి నాలుగో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం ఆసుపత్రిలో ఉంటున్న రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలావ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నాగభూషణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం విచార నిమిత్తం ఆసుపత్రి యాజమాన్యం, రోగుల నుండి వివరాలు సేకరించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 30న జరగనున్న చందనోత్సవాన్ని

# ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం ఈ నెల 30వ తేదీన జరగనుందని, ఈ యాత్రను సజావుగా, శోభాయమానంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని, రూ.1000, రూ.300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు. పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీ మాట్లాడుతూ చందనోత్సవం జరుగు ప్రతిచోట కొండపై మరియు దిగువ ప్రాంతంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కోసం అదనపు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఇతర రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసీ, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం కీలకం అని చెబుతూ, అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయవంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

## వేసవి తాపానికి ఆయుర్వేద చిట్కాలు, సూచనలు



**సీతానగరం,ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** అధిక ఉష్ణోగ్రతల కారణంగా వేసవి తాపానికి గురికాకుండా ఆయుర్వేదంతో ఉపశమనం పొందవచ్చని బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు.ఈ మేరకు ఆసుపత్రిలో పలు ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి తనిఖీలు నిర్వహిస్తూ వేసవి జాగ్రత్తలపై గురువారం ఆమె పలు సూచనలు చేశారు.వేసవి ఉష్ణోగ్రతల కారణంగా శరీరం నీటి శాతాన్ని కోల్పోతుందని దీనికి అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోని యెడల డీహైడ్రేషన్,వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.వీటికి గురికాకుండా ఆయుర్వేద ఔషదాలు మరియు ఇంటి వద్దే చేసుకోగలిగే కొన్ని ఆయుర్వేద చిట్కాలతో ఉపశమనాన్ని పొందవచ్చని అన్నారు.సబ్జా గింజలు నానబెట్టి నిమ్మరసం కలిపి అందులో కొంచెం చక్కెర వేసి త్రాగాలన్నారు.మజ్జిగలో జీలకర్ర పొడి చిటికెడు,కొంచెం బ్లాక్ సాల్ట్ వేసి తీసుకోవాలి.వట్టివేరు(ఉషీర) పొడి చేసి అందులో ధనియాలు పొడి కలిపి కషాయం తీసుకోవాలి.శతావరి(పిల్లి పీచర) వేళ్ళు పొడి పాలలో కలిపి తీసుకున్నా ఉపశమనం కలుగుతుందన్నారు.అతి మధుర ఆరా చెంచా గ్లాసులో కలిపి త్రాగాలి.ఉసిరికి పౌడర్ లో గుంటగలగర ఆకు,పెరుగు కలిపి తలకి పట్టించి గంట తర్వాత స్నానం చేయాలి.దోసకాయ రసం ముఖం,చర్మం పై పూతగా వేసుకున్న ఎండకు పొడి బారకుండా ఉంటుందన్నారు. అలాగే ఆయుర్వేద ఔషదాలు,కషాయాలు ముఖ్యంగా దాన్యకపంచక కషాయం,షధ%శీ%గపానీయం,ద్రాక్షసవలు,దశమూల కషాయాలు వేసవి తాపాన్ని తగ్గిస్తాయన్నారు.వేసవి కాలంలో వచ్చే చర్మ సంబంధిత వ్యాధులకు ఖాదిరారిస్ట,సోమరాజి, మరిచ్యది తైలాలు, విడంగ చూర్ణం ఉపయోగపడతాయన్నారు.ఆహారనియమావళి పాటించాలని శాఖాహారం ఎక్కువగా తీసుకోవాలని,తాజా ఆకుకూరలు,కీర దోస,పుచ్చకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే ఆహారానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రతలు తీసువాలని డాక్టర్ హేమాక్షి కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మ తదితరులు ఉన్నారు.

## నేడు తాళ్లపేటలో సీతారామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** మండలంలోని తాళ్ల పేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్టా కార్యక్రమం శుక్రవారం నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. తొలి రోజు అయినా శుక్రవారం పాలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, ధ్వజారోహణ కార్యక్రమం తో పాటు పుణ్యా వచనం,మండపారాధన, రిత్వికలచే లోక కళ్యాణార్ధం హెూమాలను నిర్వహించనున్నారు. 12న గోపూజతో పాటు విగ్నేశ్వర పూజ, ప్రాతః కాల అర్చనలు, మూలమంత్ర జపములు, సూర్య నమస్కారములు, దాన్యాధివాసం, హెూమాలతో పాటు నీరాజనా మంత్ర పుష్పాలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. 13న గణపతి పూజ తో పాటు రామ గాయత్రి హెూమం, ప్రతిష్టాంగ హెూమములు, సంభారహెూమాలు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ స్థాపన. కళ న్యాసం,, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, భక్తజన దర్శనాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పలు సాంస్కృతిక, పౌరాణిక నాటకాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటీ నిర్వాహకుల పేర్కొన్నారు.

## కొలతలు పూర్తిచేయాలి



**రామభద్రపురం, మేజర్ న్యూస్:** ఉపాధిహామీ పథకం పనుల్లో వేతనదారులు కొలతలు పూర్తిచేసే విధంగా పనులు చేపట్టాలని ఏపీవో గొలగాని త్రినాధరావు సూచించారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో గురువారం ఉపాధిహామీ పథకంపనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం, మధ్యాహ్నం 2 పూటలా పనులు చేయడం ద్వారా స మారు రూ.300ల వేతనం పొందవచ్చునన్నారు. పనుల్లో కూడా నాణ్యత పెంచాలని తెలిపారు. అనంతరం మస్తరు వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎ.పి.జి. ఈ.ఎ.తెర్లాం తాలూకా అధ్యక్షుడిగా బాబు కృష్ణం నాయుడు ఎంపిక ఏకగ్రీవం



**తెర్లాం ఏప్రిల్ 10( మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తెర్లాం తాలూకా అధ్యక్షుడిగా అ లజంగి బాబు కృష్ణం నాయుడు ఏక గ్రీవంగా ఎన్నకైనట్టు ఎన్నికల అధికారి గిడి జాల లక్ష నాయుడు ప్రకటించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శిగా షేక్ బెహ ర నుషా బేగం అసోసియేట్ ప్రెసిడెంటు గా డి. వెంకట రమణ చేపెన రామి నాయుడు కోశాధికారిగా శివకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అలాగే మరో ఆరు గురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైన నట్టు ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు కంది వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం , సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎన్నికైన సంఘ సభ్యులకు సూచించారు. తక్షణమే పి. ఆర్.సి.కమీషనర్ నియమించాలని ఈ లోగా ఐ.ఆర్. ప్రకటించడంతో పాటు పెండింగ్ డి. ఎ.లు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పక్షులను కాపాడుకుందాం



**బొబ్బిలి, ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** మండుతున్న ఎండలకు విలవిల లాడుతున్న పక్షులను కాపాడు కునేందుకు ప్రజలు , శ్రేయోభిలాషులు ముందుకు రావాలని అభిమాని ఫౌండేషన్ అధ్యక్షుడు రెడ్డి రాజగోపాల్ నాయుడు పిలుపునిచ్చారు. గుక్కెడు నీళ్ళు, పిడికెడు అపరాలు అందించి ఈ వేసవి కాలంలో పక్షులను కాపాడుకుందాం, తక్కిన కాలం అంతా అవి మన ప్రకృతిని ఆ పక్షులే కాపాడుతాయని అన్నారు. ముఖ్యంగా పక్షులను కాపాడేందుకు చిన్నారుల్లో చైతన్యం తీసుకు రావాలని విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ ని కోరుతున్నాము.మూగజీవాలను కాపాడుకునే బాధ్యత అందరం తీసుకోవాలని అభిమాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ఏళ్లుగా నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమాల ద్వారా పక్షులను కాపాడే సేవకు పర్యావరణ మిత్రులు అనేక మంది ముందుకు వచ్చి బర్డ్ ఫీడర్స్ ని ఇళ్లలో ఏర్పాటు చేసి పక్షులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అలాగునే మరింత మంది ముందుకు వచ్చి పక్షులకు అండగా నిలిచేందుకు ముందుకు రావాలని కోరారు.

## వైసీపీ అన్ని తప్పుడు ప్రచారాలే: శ్రీనివాసరావు




**చీపురుపల్లి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఇటీవల అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా పర్యటన లో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి అరకు ప్రాంతానికి వెళ్లే రోడ్డు మార్గంలో చిన ముషి డివాడ డిజిటల్ అయాన్ జోన్ వద్ద నీట్ రాసేందుకు వెళ్లే విద్యార్థులకు ట్రాఫిక్ వలన అంతరాయం కలిగిందని, దీని కారణంగా విద్యార్థుల పరీక్షలకు హాజరు కాలేకపోయారని వైసీపీ నాయకుల తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అసలు నిజమేంటో తెలియకుండా అసత్య ప్రచారాలను పవన్ కళ్యాణ్ పై చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. విశాఖ ట్రాఫిక్ అడిషనల్ సీపీ ఈ సంఘటన పై సిసి ఫుటేజ్ లు బయటపెట్టి అసలు వాస్తవాలు ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలతో జనసేన అధినేతపై లేనిపోని బురద జల్లాలని ప్రయత్నం చేయడం చాలా సిగ్గు చేటన్నారు. ఒకసారి పోలీస్ సోదరులందరు ఐక్యతగా ఆలోచించి ఆయన బందోబస్తుకు వెళ్ళకుండా స్ట్రైక్ చేస్తే ప్రజలు చేతుల్లో ఎవరికి గుడ్డ లూడిపోతాయో బాగా అర్థమవుతుందన్నారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ మరణంపై కూడా శవరాజకీయాలు చేస్తూ కులాలను, మతాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసి, శవాలపై పేలాలు అమ్ముకునే వారిగా వైసీపీ నాయకులు తయారయ్యారని విమర్శించారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు, గిరిజనులకు సాగు పట్టాలు ఇచ్చే వరకు సీపీఐ పోరుబాట




**బొబ్బిలి ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఇప్పటి వరకూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేది ఎప్పుడని సిపిఐ నాయకులు ప్రశ్నించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు గిరిజన సాగు చేస్తున్న భూములకు పట్టాలు అలాగే వారు నివాసముంటున్న గ్రామాలను దగ్గరలో ఉండే పంచాయతీల్లో చేర్పించే వరకు సిపిఐ పార్టీ పోరుబాట సాగిస్తుందని సిపిఐ పార్టీ ఒమ్మి రమణ అన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయిలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని కోరారు. గిరిజనుల సాగు చేస్తున్న భూములకు పట్టాలిచ్చి. గ్రామాలను అందుబాటులో ఉండే పంచాయతీలో చేర్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ పి. కృష్ణ, సిపిఐ శాఖ కార్యదర్శి బిహాన్, చిరంజీవి, జీర, టింగు తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సై పి రామారావు వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్

గొలుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్

గొలుగొండ పోలీస్ స్టేషన్ అధికారి పిరామారావు లక్ష్మివారం నాడు గొలుగొండలో వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫారం పరిమితి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించకూడదని రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి డ్రైవింగ్ నిబంధనల గురించి ఆటో డ్రైవర్లకు తగు సూచనలు ఇచ్చారు

## కారిడార్ నిర్వాసితులకు పదిహేను లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసిన నిర్వాసితులు



నక్కపల్లి: మండలం లోని చందనాడ లో ఈరోజు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేసి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నదని ఆర్డీవో వి.వి.రమణ అన్నారు. గురువారం చందనాడ లో గ్రామ సభ లోఆర్డీవో వి.వి.రమణ మాట్లాడుతూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ ప్రకారం 2024 డిసెంబర్ 31 నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి ప్యాకేజీ కి అర్హులుగా చందనాడ, తమ్మయ్యపేట,తుమ్మల పేట గ్రామంలో 346 మంది లబ్ది దారులు వచ్చారని వీరి కి ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు ప్యాకేజీ, పెద్ద బోదుగాలం రెవెన్యూ లో 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు.భూమి సమస్యలు పరిష్కారం చేస్తామని తమ్మయ్యపేట లో తొలగింపులో ఉన్న ఇల్లులకు త్వరలో నే నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు,ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్సార్ సిపి నాయకులు వీసం రామకృష్ణ మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి నిర్మాణ ఖర్చు లు పరిగణనలోకి తీసుకుని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారికి ఇరవై ఐదు లక్షలు రూపాయలు, రైతుల దగ్గర భూములు స్వాధీనం చేసుకోవడం వలన ఉపాధి కోల్పోతున్న కూలీలు, వృత్తిదారులకు, దళితులకు పదిహేను లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, అర్హత ఉన్న వారు కి అవార్డు ప్రకటించిన తేదీ నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి వివాహం అయిన మహిళలకు కూడా ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు రూపాయలు చెల్లించాలని అలా అయితే మరలా పునరావాసం కల్పించే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోగలమని లేకపోతే ఇల్లు నిర్మించు కోలేక ఇక్కడ నివాసాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందారు. పరిశ్రమలు అభివృద్ధి కోసం భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న మా సమస్యలు పరిష్కారం చూపకుండా నిర్మాణాలు ప్రారంభించారని, పరిశ్రమలకు భూములు కేటాయించారని ఇది ఎంత వరకు సమంజసమని నిర్వాసితులు అందరూ మమ్మల్ని ఆదుకోవాలని ముక్తకంఠంతో ఆర్డీవో ను కోరారు.దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్యాకేజీ పెంచే విషయం వెంటనే కలెక్టర్ గారు దృష్టికి తీసుకు వెళ్తామని, అర్హత కలిగి ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేని వారు వారం రోజులో దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ మూర్తి, గ్రామ సర్పంచ్ తళ్ళరోహిణి భార్గవ్,చందనాడ ఎం పి టి సి గంటా తిరుపతిరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, పుణ్యమంతుల బాబూజీ,రోకళ్ళ గోవిందరావు,పుణ్యమంతుల సత్తిబాబు,తళ్ళ అప్పలస్వామి ,సూరకాసుల పెదకాపు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశపరీక్ష తేదీ మార్పు



రావికమతం ఏప్రిల్ 10 మెజర్ న్యూస్ : మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష తేదీ మారిందని మరుపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె సత్యసునీల్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి లో ప్రదేశానికి ఆసక్తిగల విద్యార్థులు ఏప్రిల్ 20న మరుపాక మోడల్ స్కూల్లో నిర్వహించే ప్రవేశ పరీక్షలో పాల్గొనలని ముందుగా సమాచారం ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఇదే రోజున ఈస్టర్ పండగ అయి నందున ప్రవేశ పరీక్ష 21వ తేదీకి ప్రభుత్వం మార్చిందని ఆయన చెప్పారు. ఈ మార్పును దరఖాస్తు చేసిన విద్యార్థులు గమనించాలని ఆయన కోరారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 21వ తేదీన 10 గంటలకు పాఠశాలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

### అయోధ్య రామ రథయాత్ర 13 నుంచి ప్రారంభం - పిల్లా రమా కుమారి



మునగపాక ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ ఈనెల 13వ తేదీ ఆదివారం అయోధ్య శ్రీరామ రద యాత్ర ప్రారంభమవుతుందని ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి తెలిపారు, దీని లో భాగంగా ఉమ్మలాడ, నాగు లపల్లి, వాడ్రాపల్లి, మంగళ వరపు పేట గ్రామాలలో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు, అయోధ్య శ్రీరామ రథయాత్రను మన ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలంలో రథ యాత్రను విజయవంతం చేయాలని, రామ భక్తులందరూ పాల్గొనాలని తెలిపారు, 13వ తేదీ ఆదివారం ఉమ్మలాడ, నాగులపల్లి, ఒంపోలు, గంగాదేవి పేట గ్రామాలలో రథయాత్ర ప్రారంభమై, మళ్లీ 14వ తేదీ సోమవారం అరబుపాలెం, మున గపాక, వాడ్రాపల్లి గ్రామాలలో అయోధ్య శ్రీరామ రథయాత్ర కొనసాగుతుందని ఈకార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామకుమారి కోరారు, ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ ప్రచారక్ ఆడారి గంగాధర్,మల్ల వరహా నర్సింగరావు, పథకం శెట్టి రామజోగి నాయుడు,మొల్లేటి సత్యనారాయణ, దొడ్డి బుజ్జి, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, మొల్లేటి నారాయణరావు, పల్లి రాజు, పల్లి నర్సింగరావు, గొల్లవిల్లి సత్యనారాయణ,

# గొలుగొండ జాతీయ పౌష్టికా ఆహార పక్షోత్సవాలు




గొలుగొండ ఏప్రిల్ 10మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో పోషణ పక్షోత్సవాలులో బాగముగా పురం అల్లూరి సీతారామరాజు పార్క్ లో ఐ సి డి ఎస్ గొలుగొండ పరిధిలో ఉన్న గొలుగొండ మరియు నాతవరం మండల అంగన్వాడీ కార్యకర్తలకు సి డి పి ఓ శ్రీ గౌరి సమావేశం ఏర్పాటు చేసిమొదటి 1000 రోజులు (గర్భస్థ దశ నుండి 2 సంత్సరాలు వరకు )సంరక్షణ పై శ్రద్ధ వహించుట లబ్దిదారులు స్వయముగా తమంతట తామే పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (%జహీూవీ% )అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహర లోపం నివరించడం పిల్లలలో ఊభకాయన్ని తగ్గించడానికి ఆరోగ్యాకరమైన జీవనసైలి అలవాటు చేసుకునేలా చేయడం మొదలైన వాటి పై అవగాహన కల్పించి గ్రామ స్థాయి లో తల్లులకు లబ్ధిదారులకు తెలియచేయాలనీ చెప్పటం జరిగింది అని సిడి పిఓ శ్రీ గౌరి విలేకరుల సమావేశంలో తెలిపారుఈ అవగాహనా కార్యక్రమం లో సూపర్ వైజెర్లు సత్య శ్రీ, సత్యవతి, నాగ జ్యోతి, విజయలక్ష్మి, సూర్య ప్రభ, %దీూజ% కిరణ్ పాల్గొన్నారు.

# పాత్రికేయులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### రాష్ట్ర హోంమంత్రి "వంగలపూడి అనిత"



నక్కపల్లి :అనకాపల్లి జిల్లాలో ఉన్న పాత్రికేయుల సమస్యలపై సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు నక్కపల్లి లో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు ,కోరాడ చంద్రరావు ల నాయకత్వంలో రాష్ట్ర సీనియర్ నాయకులు సిహెచ్ఎల్బి స్వామి ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, పాయకరావుపేట నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కోమర్తి గోవిందు, సత్యనారాయణ లతోపాటు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి వెంకట అప్పారావు, కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే అక్రిడేషన్ కమిటీలను నియమించాలని సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ప్రతి ఒక్క జర్నలిస్టుకి ప్రీమియం చెల్లించే విధంగా కృషి చేయాలని, రాష్ట్రంలో దాడుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్క పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని, పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న అర్హత కలిగిన పాత్రికేయులు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ,నక్కపల్లి మండలం లో గతంలో పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు తక్షణమే స్థలాలు కేటాయించాలని కోరుతూ పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆమె జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇస్తూ రాష్ట్రంలో జర్నలిస్టులపై ఎటువంటి దాడులు జరిగిన ఉపేక్షించేది లేదని చెప్పారు. జర్నలిస్టుల పెట్టిన తప్పుడు కేసులను పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే నాయకులు సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, విజయ్ ,అశోక్, గణేష్ ,అవ్వ వెలగా లోవరాజు, సేనాపతి లోవరాజు ,నాగేశ్వరరావు , సాక్షి గణేష్ లతోపాటు పలువురు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండా : హెూంమంత్రి అనిత

### ప్రతి సమస్యనూ పరిష్కారిస్తా అర్జీదారులకు హెూంమంత్రి హామీ



నక్కపల్లి ,ఏప్రిల్ 10:- ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రజాదర్బార్ నిర్వహించారు. అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి గోడు వింటూ, వినతులు స్వీకరించారు. హెూంశాఖకు సంబంధించిన సమస్యలపై అప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులను పరిష్కారం దిశగా ఆదేశించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా వింటూ పరిష్కారం చేస్తానని హెూంమంత్రి హామీ ఇచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోసం తన కార్యాలయం ద్వారాలు తెరిచే ఉంటాయని ఎప్పుడైనా కలిసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని ఆమె ప్రజలకు వెల్లడించారు.తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తూ..వారి కష్టాలు తీరుస్తానంటూ హెూం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని స్పష్టం చేశారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం హెూంమంత్రి ప్రజదర్బార్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో వివిధ నియోజకవర్గాలు, పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి హెూంమంత్రి అనిత సమస్యలు తెలుసుకున్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 600కు పైగా అర్జీలు వచ్చాయన్నారు. భూమి సమస్యలు, కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు, కుటుంబ కలహాల నేపథ్యంలో కేసులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్ని అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు.

## వేసవిలో ఏ గ్రామంలోనూ దాహం కేకలు వినిపించకూడదు



**బాడంగి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఏ గ్రామంలోనూ త్రాగునీటి కోసం దాహం కేకలు వినిపించకూడదని ఆర్డబ్ల్యూఎస్ సూపర్డెంట్ ఇంజనీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ కవిత అన్నారు గురువారం ఆమె మండలంలోని పాల్తేరు వేగావతి నదిలో గల బాడంగి మరియు దత్తిరాజేరుమండలాల్లో గల పలు గ్రామాలకు త్రాగు నీటిని సప్లై చేసే సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ ఐఎఫ్ వెల్స్ మరియు పంపు హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు 75 హెచ్ పి నాలుగు పంపు సెట్లు ను మరియు సాలెన్ బోర్డులను అవి పని చేసే విధానమును తనిఖీ చేశారు ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు గ్రామాలన్నింటికీ త్రాగునీరు నిరంతరం అందేటట్లు చూడాలని పైపులు లీకేజీ వస్తే వెంటనే వాటిని మరమ్మతు చేసి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడవలెను అని ఆమె అన్నారు త్రాగునీరు సప్లై నిరంతరం ఉంటుందని పాల్తేరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఉడముల అప్పలనాయుడు ఆనందం వ్యక్తం చేస్తూ తెలిపారు బాడంగి మండలం త్రాగు నీటి సప్లైవిభాగం కాంట్రాక్టర్ పోల మహేశ్వర ను మెంటినెన్స్ మరియు వేసవిలో నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు డి ఇఇ ఢిల్లీ శ్వరరావు, ఏఈలు కార్తీక్, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభలు సక్రమంగా నిర్వహించాలని వినతి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** మండలంలో ఈ నెల 14 నుంచి జరిగే గ్రామ సభలను సక్రమంగా నిర్వహించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ప్రతినిధులు ఎంపీడీఓకు గురువారం విన్నవించారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు ఆ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనుల గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పన కోసం చేపట్టే సభల లక్ష్యాలను ప్రజలకు వివరించాలని వారు కోరారు. రోజుకు ఒక్క గ్రామంలోనే సభ నిర్వహించాలని, అధికారులంతా హాజరు కావాలని సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో అధ్యక్షుడు చందక రమణ, కార్యదర్శి సూర్యం, సభ్యులు కెల్ల రమణ తదితరులు ఉన్నారు.

## పిల్లల్లో పెరుగుదలకు పౌష్టికాహారం అందించాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:**పిల్లల్లో బరువు, ఎత్తు పెంచడానికి ఎక్కువగా పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పోలాకి కృష్ణకుమారి కోరారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గురువారం బూసాయవలసలో తల్లులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడం వల్ల ఊభకాయం వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాగే వెయ్యి రోజుల సంరక్షణ గురించి వివరించారు. గర్భిణీగా నమోదైనప్పటి నుంచి ప్రసవించేవరకు ఎలంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తల్లులు హాజరయ్యారు. అలాగే రామభద్రపురం కేంద్రంలో కూడా గర్భిణులకు పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్వైజర్ సూర్యకుమారి అవగాహన కల్పించారు.

## సారా తయారీ, వినియోగంపై నిఘా పెట్టాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** మండలంలో సారా తయారీ, వినియోగంపై పూర్తి స్థాయిలో అధికారులు నిఘా పెట్టాలని ఎంపీపీ, నవోదయం 2.0 కమిటీ చైర్ పర్సన్ అంబల్ల సుధారాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నవోదయం 2.0 కమిటీ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో ఆమె మాట్లాడుతూ సారా రహిత మండలంగా తీర్చి దిద్దడానికి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని చెప్పారు. సారా తయారీ, వినియోగంపై గ్రామ స్థాయిలో నిఘా పెట్టాలని సూచించారు. ఎక్సైజ్ సీఐ వెంకటరావు మాట్లాడుతూ మండలంలో ఎక్కడా సారా తయారీ లేదన్నారు. ఎవరైనా వినియోగిస్తే కమిటీకి సమాచారం అందించాలని సూచించారు. రైల్వే సలహా మండలి సభ్యులు అంబల్ల శ్రీరాములనాయుడు, ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఏఎస్సై మూర్తి, డీటీ రవిశంకర్ పాల్గొన్నారు.


## ఘనంగా గర్భిణీలకు శ్రీమంతాలు



**బొబ్బిలి, ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** తల్లి గర్భం దాల్చిన నుంచి రెండేళ్ల పిల్లలకు నాణ్యమైన పోషకాలు అందించాలని ఐసిడిఎస్ పిఓ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా గురు వారం పోషణ పక్వాడ్ ప్రోగ్రామ్ వల్లభాయి స్కూల్ లో జరిపించడం అయినది. తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి వివరించారు. అనంతరం గర్భిణీలు ఐదుగిరికి సీమంతాలు జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులు, తల్లులు అంగన్వాడి టీచర్స్ జె. కామేశ్వరి. భారతి. లక్ష్మి. సెక్టార్ సూపర్వైజర్.సి హెచ్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ మంజూరులో ప్రభుత్వం విఫలం



**చీపురుపల్లి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ, కూటమి నాయకులు మోసపూరితమైన హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు పెన్షన్లు పొందని బాధితులకు అండగా నిరసన ర్యాలీ వైసీపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు,, వికలాంగులు వారితో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి పాలకులు అమలు చేయకపోవడానికి గల కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెన్షన్లకు అర్హులైన ఏ ఒక్కరికి ఏ కారణం చేత పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పెన్షన్ల మంజూరు లో కూడా రాజకీయాలను వాడుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చీపురుపల్లి మండలంలో సుమారు 300 మంది లబ్ధిదారులు అన్ని అర్హతలు కలిగి ఉండి ఆన్లైన్ చేసుకున్నప్పటికీ వారికి పెన్షన్ మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టిన కూటమి పాలకుల పనితీరును ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన బుద్ధి ప్రజలు కూటమి పాలకులకు చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది వితంతువులు వృద్ధులు మాట్లాడుతూ తాము పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నప్పటికీ తమకు పెన్షన్ రావడంలేదని, తమ తర్వాత దరఖాస్తులు చేసుకున్న వారికి పెన్షన్ ఎలా మంజూరు అవుతున్నాయని వారు వాపోయారు. రాజకీయ కక్షలతో పెన్షన్లు మంజూరు చేస్తే పేదలు తాము ఎలా బతికేదని వారు ప్రశ్నించారు. అధికారులు రాజకీయాలకు వత్తాసు పలకకుండా అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాల ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, పార్టీ మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం నాయకులు బెల్లాన వంశీ, పతివాడ రాజారావు, రఘుమండ త్రినాధరావు, బెల్లాన త్రినాథ్, కోరుకొండ దాలయ్య , శేఖర్, కొమ్ము చిరంజీవి, ఇప్పిలి కృష్ణ , ఎల్ ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు 'కోట్ల' ఔదార్యం



**పూసపాటిరేగ,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** గుడి, బడి అనే కాకుండా ఎవరికైనా తీవ్ర అనారోగ్య పాలైన సాయం అని వచ్చినవారు ఎవరైనా తానున్నానంటూ దాతృత్వం చాటుకుంటున్నారు ఆ యువ నేత. ఇప్పటికే పలు ప్రజాహిత కార్యక్రమాలకు తన సొంత సొమ్మును ఖర్చు చేసిన ఆయన తాజాగా మండలంలోని తాళ్ల పేట గ్రామంలో రామాలయ నిర్మాణానికి రూ. లక్ష నగదు ను అందించి తన ఆర్థిక సేవా నిరతితో పాటు భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.ఆయనే మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీ సర్పంచ్, జనసేన యువనేత అయిన కోట్ల రఘు. మొదట తన పంచాయతీ అయిన కొవ్వాడలో తన తండ్రి పరిసనాయుడు సర్పంచ్ గా ఉన్న హయాంలోనే యువ నాయకుడుగా ఉన్న కోట్ల రఘు పంచాయతీలో తాగునీటి సమస్యలతో పాటు స్మశానాల సమస్యలు వేధిస్తుండేవి. అప్పట్లోనే తాను సంపాదించిన సంపాదనలో తన మాతృభూమికి ఏదో చేయాలన్న తపన మిగిలాడేది. మొదటిలోనే తాగునీటి ఇబ్బందులకు లోనవుతున్న మహిళలు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకునేందుకు నానా అవస్థలు పడుతుండేవారు.ఆ సమస్యను పరిష్కరించేందుకు అప్పటిలోనే తన సొంత సొమ్మును వెచ్చించి ప్రతి ఇంటికి వేసి పంచాయితీలో తాగునీటి సమస్య లేకుండా అపర భగీరధుడుగా గుర్తింపు తెచ్చుకున్న రఘు తర్వాత ఇదే మాతృభూమికి అన్ని హంగులతో కూడిన రుద్ర భూమిని నిర్మించి, విశాలమైన రహదారిని నిర్మించి రఘు ఔరా అనిపించుకున్నారు. తర్వాత కాలంలో సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన కోట్ల రఘు తన పంచాయితీ అయిన కొవ్వాడలో అన్ని హంగులతో కూడిన సదుపాయాలను కల్పించడమే కాకుండా ఆర్థిక పరిస్థితి బాగోలేని అనారోగ్య పాలైన వారిని ఆర్థికంగా ఆదుకోవడంలో తానున్నానంటూ తన సొంత సొమ్మును ఆర్థిక సాయం చేస్తూ భళా అని అనిపించుకుంటున్నారు. అంతేకాకుండా నియోజక వర్గంలో చాలావరకు ఆధ్యాత్మిక దేవాలయాలు, గుడిలు చేసే వారంతా కోట్ల రఘును ఆశ్రయిస్తూ వస్తున్నారు. అటువంటి వారందరికీ ఆర్థిక సాయం చేస్తూ దేవాలయాల ధర్మదాతగా తాతృత్వాన్ని చాటుకుంటూ వస్తున్నారు. తాజాగా తాళ్ల పేట గ్రామానికి చెందిన వాళ్లే అక్కు నాయుడు,వాళ్లే సత్యనారాయణ,పిన్నింటి గణపతి,గుడివాడ గణపతి లకు చెందిన రామాలయ కమిటీ నిర్వాహకులు సర్పంచు, యువ నేత అయిన కోట్ల రఘును ఆశ్రయించుగా రూ. లక్ష అందించి తన ఆర్థిక సేవ నిరీతిని చాటుకున్నారు.




# సమస్యల పరిష్కారమే లక్ష్యం

### రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచనలు




శ్రీకాకుళం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: గ్రామాల వారీగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. గురువారం టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్‌కి చెందిన అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే, పీజీఆర్ఎస్, పౌర సేవల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మ్యూటేషన్, ఆస్తుల తగాదాల పరిష్కారానికి రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను పూర్తిగా వినియోగించాలన్నారు. రీసర్వేలో ఎదురవుతున్న అభ్యంతరాలను వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తులను ఎస్ ఎల్ ఏ గడువు దాటి పోకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఇంటి స్థలాల పట్టాల వెరిఫికేషన్, నీటి పన్ను వసూలు వంటి అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, టెక్కలి ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి, పలాస ఆర్డీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

### వెనుకబడిన కులాలకు, షెడ్యూల్ కులాలకు

## సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్

వెనుకబడిన కులాలకు, షెడ్యూల్ కులాలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలని రుణాలు మంజూరు, వసతి గృహాలు నిర్వహణ, పూర్తిస్థాయిలో జరగాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి బీసీ సంక్షేమ అధికారులు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు బిసి కార్పొరేషన్ ఆఫీసర్లు ఎస్సీ కార్పొరేషన్ ఆఫీసర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ బీసీ ఎస్సీ రుణాలు అర్హులైన వారికి న్యాయంగా అందించాలని, మరి ఆర్థిక పురోభివృద్ధి కి సహకరించే విధంగా జరగాలని అన్నారు. బీసీ వసతి గృహాలు, ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిస్థితులు కల్పించాలని, ఇటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణ చేయాలని అన్నారు. పేద విద్యార్థులు హాస్టల్ ల ఉండి విద్య నేర్చుకుంటున్నారని అటువంటి విద్యార్థి విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ తో పాటు మంచి భోజన సదుపాయం కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు విషయంలో కూడా అర్హులైన వారిని గుర్తించి వారికి న్యాయం జరిగే విధంగా రుణాలు మంజూరు చేయాలని నాలుగు శాఖల అధికారులకు సూచించారు ఈ కార్యక్రమానికి నాలుగు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల 6వ తరగతి ప్రవేశపరీక్ష 21వ తేదీకు వాయిదా..



నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: ఈనెల 20వ తేదీన జరగవలసిన ఏపీ మోడల్ స్కూల్, ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష 21వ తేదీకి వాయిదా వేయబడిందని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. 20వ తేదీ ఈస్టర్ పర్వదినం సందర్భంగా ప్రవేశ పరీక్ష రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారులు వాయిదా వేసినట్లు అని అన్నారు. 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసిన విద్యార్థినీ విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు. ఏపీఎంఎస్. ఏపీ సి ఎఫ్ ఎస్ ఎస్. ఇన్, వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని పరీక్ష హాలుకు హాజరు కావలసి ఉంటుందని ఆమె వివరించారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ పై విషయాన్ని గమనించగలరని ఒక ప్రకటనలో ఈదుల వలస మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు.

### జిల్లా లో నేడు రేపు గావ్ చలో అభియాన్



కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లాలో రెండు రోజులు అన్ని మండలాల్లో గావ్ చలో అభియాన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ రెండురోజులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసు కోవడం జరుగు తుందని, ప్రభుత్వ కార్యాయాలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలు దేవాలయాలు, సందర్శించడం కార్య కర్తలకల వడం, వారి మనోభావాలు తెలు సుకోవడం జరుగుతుందని అన్నా రు. బూత్ కమిటీ సభ్యులతో సమావేశాలు, రచ్చబండ కార్య క్రమాలు ఉంటాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీ ఆదేశాలు పాటించి కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.

### రాష్ట్ర కార్యక్రమంగా మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు



శ్రీకాకుళం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు ఏప్రిల్ 11, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారంనగరంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం, శ్రీకాకుళం 80 అడుగుల రోడ్డులో నూతనంగా నిర్మించిన బీసీ భవన్‌ను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు...



నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం 117 జీవోను రద్దు చేసి దానికి ప్రత్యమ్నాయంగా పాఠశాలలను ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలను కుదించి, ఎత్తివేయాలని పన్నాగం చేస్తుంది దీనిలో భాగంగా ఎస్ ఎంసి తీర్మానాలు చేసి అర్జెంటుగా ఆన్లైన్ చేయాలని,అదీ తక్షణమే చేయాలని ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ పనిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంటే విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి చేసుకుంటే ఉపాధ్యాయులకు ఉపశమనం కలుగుతుందని యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లండ బాబూరావు బమ్మిడి శ్రీరామ మూర్తి లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాన్ని సంబంధిత విద్యాశాఖ అధికారులతో చేయించి టీచర్లకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎస్ఎంసి తీర్మానాలు చేసి మండల విద్యాశాఖ అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఇదివరకే పంపించడం జరిగినది మరలా ఇప్పుడు ఓ ప్రక్క విద్యార్థులకు పరీక్షలు జరుగుచుండగా ఎస్ఎంసి తీర్మానాలు చేసి అప్లోడ్ చేయమని ఒత్తిడి చెయ్యడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. , ప్రతి గ్రామంలో బేసిక్ ప్రైమరీ స్కూలు అంటే ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహించాలని , అన్ని పంచాయతీ కేంద్రాల్లో కూడా మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు ఐదు తరగతి గదులు మౌలిక వసతులను కల్పించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు మోడల్ ప్రైమరీ స్కూల్ పేరుతో పంచాయితీలో ఉన్న స్కూళ్లు అన్నిటిని ఫౌండేషన్ స్కూళ్లు గా మార్చడం అనే ఆలోచన సరైన పద్ధతి కాదని దీని ద్వారా ప్రైవేటు కి చేయూతనిచ్చిన వారం అవుతామని తెలియచేశారు అలాగే ఇప్పుడున్న ప్రాథమికోన్నత పాఠశాలలను అవకాశం ఉన్న దగ్గర 60ఉంటే హై స్కూల్ గా అప్ గ్రేట్ చేసికూటమి ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణల పేరుతో ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయాలి కానీ బలహీనపరచడానికి ప్రయత్నం చేయవద్దని యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేశారు.



### దివ్యాంగుల సంక్షేమానికి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడి.

కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్) దివ్యాంగుల సంక్షేమానికి ఎన్డిఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టం చేశారు.స్థానిక దివ్యాంగుల స్కూల్ లో అర్హులైన వారికి ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరు ముఖం లో చిరునవ్వు ఉండేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు.దేశంలో ఎక్కడ లేనివిధంగా పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.దివ్యాంగులకు, విద్యలో కాకుండా, ఉద్యోగ ఉపాధి లో కూడ రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అన్నారు. దేశంలో ఎన్నడూ లేనివిధంగా దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తూ ప్రభుత్వం చేయూత నిస్తుందని అన్నారు.సమాజంలో వారు కూడ తలెత్తుకోనేవిధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిదన్నారు. కార్యక్రమం లో యంపిపి సవర సావిత్రి, యంపిడిఓ నీరజ,మాతల గాంధీ, ఆగతముడి అరుణ్ కుమార్, లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, పడాల లక్ష్మణ రావు,పడాల వెంకట కృష్ణ, ఆగతముడి మాధవరావు, టోంపల తిరుపతిరావు, కొమరాపు వెంకటరావు,లోతుగెడ్డ రవికుమార్, అరుబోలు దశరథ రావు,అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## విక్రంపురంలో బిజెపి నాయకులు పర్యటన



టెక్కలి మేజర్ న్యూస్:10

బిజెపి పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండలంలోని విక్రాంపురం గ్రామంలో బిజెపి నాయకులు పర్యటించి, గావ్ చలో.. బస్తీ చలో మరియు పల్లెకు పోదాం అనే కార్యక్రమం మండల అధ్యక్షులు జర్జన రాంజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ ఎండ తీవ్రతపై తగు జాగ్రత్తలు తీసుకుంటూ పని చేసుకోవాలని తెలిపారు. పని ప్రదేశాలలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో బిజెపి జెండాలతో ర్యాలీ నిర్వహించి అంగన్వాడి, పాఠశాలలను సందర్శించారు. పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి తెలిపారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మౌలిక వసతులు ఏవైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చిన్నారులకు విద్యార్థులకు త్రాగునీరు సమస్య ఉందని సిబ్బంది తెలిపారు. వేసవి దృష్ట్యా ఎండాకాలంలో తప్పనిసరిగా త్రాగునీరు అవసరమని త్వరలోనే ఉన్నతాధికారులకు తెలియపరచి పిల్లలకు త్రాగునీరు అందించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోర్చ జిల్లా అధ్యక్షుడు జన్ని పరమేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, స్వచ్ఛభారత్ కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు, నియోజకవర్గం కో బికన్వీనర్ నడిపూరు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు నేతింటి రాజారావు, శాసనపూరి శ్రీను, యువ మోర్చా మండల అధ్యక్షులు సంపతరావు రమేష్ పాల్గొన్నారు

## బీసీ కార్పొరేషన్ రుణాలు గ్రౌండింగ్‌కు చర్యలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్:** బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ మంజూరు చేసిన రుణాలను త్వరి తగతిన గ్రౌండింగ్ చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయం అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు గురు వారం గరుగుబిల్లి, తోటపల్లి, రావివలస, గ్రామాల్లోని బ్యాంక్ అధికారులను కలిసి రుణాలు గ్రౌండింగ్ సంబంధించి మండల అధికారులు మాట్లాడారు. మండ లానికి బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలకు అర్హులైన వారిని ఎంపిక చేసి మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం అధికారులు జాబి తాలను గరుగుబిల్లి, తోటపల్లి గ్రామాల్లోని ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు తోపాటు గరుగుబిల్లి స్టేట్ బ్యాంకు, రావివలస గ్రామంలోని యూనియన్ బ్యాంకులకు రుణాలు మం జూరుకు సంబంధించి అర్హులు జాబితాను పంపించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తెలిపారు. ఈమేరకు రుణాలు మం జూరుకు సంబంధించి త్వరితగతిన బ్యాంక్ అకౌంట్ లను ప్రారంభించాలని గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జున రావుతో పాటు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సి సి చందాన తిరుపతిరావులు బ్యాంక్ అధికారులను కోరారు.

## పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్):** ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సిపిఐ నాయకులు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు టి.జీవన్న, సూరయ్యలు మాట్లాడుతూ, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.జీవన్న జిల్లా సహాయక కార్యదర్శి, జి.సూరయ్య కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతి ఆన్లైన్ పరీక్ష తేదీ మార్పు




**మెరకముడిదాం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025 - 26 విద్యా సంవత్సరములో 6 వ తరగతిలో ప్రవేశము కొరకు అన్ లైన్ ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు జరిగినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డివిఎస్ అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 20.04.2025 నుండి 21.04.2025 నకు మార్చబడినట్లు ప్రిన్స్ పాల్ తెలిపారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల లో 2025-2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతిలో చేరుటకు 20.04 .2025 ఆదివారం నాడు రాష్ట్ర వ్యాప్తముగా జరగబోవు ప్రవేశ పరీక్ష ను తేది.21.04.2025 నకు మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష తేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలల యందే 21.04.2025 న ఉ.10-00 గం.ల నుండి ఉ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరని కోరారు. విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్ సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోవలసినదిగా ఈ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తెలియ జేశారు.

# 12 నుండి 16 వరకు కళాభారతిలో సాంఘిక నాటికల పోటీలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** ఈ నెల, (ఏప్రిల్ 10: ఈ నెల 12, 13, 14, 15, 16 )తేదీలలో రాష్ట్రస్థాయి ఆహ్వాన కళాభారతిలో సాంఘిక నాటికల పోటీలు నిర్వహించ బడుతున్నాయని వి.ఎమ్.డి.ఎ, నాటకోత్సవాల అధ్యక్షులు మంతెన సత్యనారాయణరాజు వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఉదయం కళాభారతి (ఏ.సి) ఆడిటోరియంలో గత 20 సంవత్సరాలుగా వీటిని నిర్వహిస్తున్నామని, నాటకాల పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాలనుంచి మొత్తం 28 ఎంట్రీలు ఈ ఏడాది వచ్చాయని తెలిపారు. వాటినన్నింటిని ప్రోగ్రాం కమిటీ సభ్యులందరూ అధ్యయనం చేసి 9 నాటికలను ఎంపిక చేశారన్నారు. మొదటి నాలుగు రోజులు, రోజుకు రెండు నాటికలు చొప్పున, చివరి రోజు 16న ఒక నాటిక ప్రదర్శించబడి, తరువాత బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని వివరించారు. వి.ఎమ్.డి.ఎ. ట్రస్టీ, నాటకోత్సవాల ప్రధాన కార్యదర్శి డా. జి.ఆర్.కె. ప్రసాద్ (రాంబాబు) మాట్లాడుతూ ఈ పోటీలలో నాటికలను ప్రదర్శించే స్థానికేతర సమాజాలముల వారికి ప్రదర్శన పారితోషికం రూ.16వేలతో పాటు లోకల్ కన్వేయన్స్ నిమిత్తం రూ.4 వేలు అదనంగా అందజేసి ప్రదర్శన రోజున మాత్రం వీరికి వసతి ఉచితంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి, ఉత్తమ ప్రదర్శనకు రూ.18వేలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.15వేలు, తృతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.12వేలు చతుర్థ ఉత్తమ ప్రదర్శనకు రూ.10వేలు నగదు, 12 వ్యక్తిగత బహుమతులు ఒక్కొక్కరికి రూ.1500లు మూడు జ్యూరీ బహుమతులు ఒక్కొక్కరికి రూ. వెయ్యి నగదు, ప్రోత్సాహక బహుమతుల క్రింద నాటికలలో పాల్గొన్న ప్రతి బాల, నటీ నటులకు రూ.1000 నగదుతో పాటు జ్ఞాపికలు బహుకరిస్తామన్నారు. పోటీలలో ప్రదర్శించిన ప్రతి నాటిక రచయిత, దర్శకుడికి మల్టీకలర్ లామినేటెడ్ సర్టిఫికెట్స్ లను నాటిక ప్రదర్శన అనంతరం, వేదిక మీద అతిథుల చేతుల మీదుగా అందిస్తామన్నారు. నాటకోత్సవాల మహారాజ పోషకులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగు నేలమీద ప్రఖ్యాతిగాంచిన ఈ నాటకోత్సవాలకు మహారాజ పోషకులుగా వుండటం తనకు సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. కీర్తిశేషులు పైడా కౌశిక్ పేరుతో ఘనంగా నాటకోత్సవములు జరగడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే కాలంలో కూడా ఈ నాటకోత్సవాల నిర్వహణకు తనవంతు సహాయ సహకారాలు ఇలాగే కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అన్ని రోజులు నాటికల ప్రదర్శనలకు ప్రవేశం ఉచితమని, వచ్చిన ప్రేక్షకులకు ప్రతి రోజు లాటరీ తీసి బహుమతులు ఏ రోజుకారోజు నాటికల ప్రదర్శనల అనంతరం అందజేస్తామన్నారు. మరల అన్ని రోజులకు నాలుగు బహుమతులు ఇస్తామన్నారు. నాటకోత్సవాల చీఫ్ కన్వీనర్ డా. కె.జి. వేణు, మహాప్రాంగణకర్త డాక్టర్ ఎ. మంగళగౌరి రోజు వారి ప్రాంగణకర్తల వివరాలను అందజేస్తారన్నారు. ఛీఫ్ అడ్వైజర్ ఆచార్య బాబివర్ధన్ మాట్లాడుతూ ఈ నాటకోత్సవాల సమాచారాన్ని రెండు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాల వారికి తెలియజేసే బాధ్యతను పాత్రికేయమిత్రులు స్వీకరించాలని కోరారు. అనంతరం నాటకోత్సవాల బ్రోచర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో నాటకోత్సవాల ఎగ్జిక్యూటివ్ కన్వీనర్స్ బొడ్డేటి జగత్ రావు, వర్రె నాంచారయ్యతో పాటు ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## షిరిడీ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆల యంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్ర మాలు జరిగాయి. ఈసం దర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి,తది తరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్తహెూమంలు కార్యక్రమ మును వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త,అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహించారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఉప కార చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు, ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరి గింది. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదంను స్వీకరించారు.

## రెండు లీటర్ల నాటు సారాయితో వ్యక్తి అరెస్టు



**కొత్తవలస ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** ప్రోహిసన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి ఎస్ రాజశేఖర్ నాయుడు ఆదేశాల మేరకు గురువారం ప్రొఫెషనల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ విఎన్ రాజు తన సిబ్బందితో మండలంలోని జోడు మరక తమ్మన్న మెరక గ్రామాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో భాగంగా జోడు మరక గ్రామానికి చెందిన సరిపల్లి దేవుడు అనే వ్యక్తి రెండు లీటర్లు నాటు సారాయితో పట్టుకొని అదుపులో కి తీసుకొని విచారించుగా అప్పన్నదొర గ్రామంలో కొనుక్కున్నట్లు తెలియజేశారు. కొత్తవలస మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచుగా వారి ఆదేశాలు మేరకు అతను అరెస్టు చేసి ఎస్ కోట సబ్ జైలుకు తరలించినట్లు సిఐ జి ఎస్ రాజశేఖర్ నాయుడు తెలిపారు. ఈ దాడుల్లో హెచ్ సి ప్రసాదు. ఆదినారాయణ.వీర్రాజు రమేష్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి బిల్లులు చెల్లించండి



**సీతానగరం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** ఉపాధి బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు డిమెండ్ చేశారు. మండలంలోని నిడగల్లు గ్రామ సచివాలయం వద్ద గురువారం ఉపాధి వేతన దారులు తో బిల్లులు చెల్లించాలని దర్న నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం 35 పంచాయతీ లో గత తొమ్మిది వారాలు వేతన దారులకు బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పని ప్రదేశంలో కనిస సదుపాయాలు మంచినీరు,టెంట్లు, మజ్జిగ,వైద్య కిట్లు సదుపాయాలు కల్పించడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని. తక్షణం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేసారు. అనంతరం నిడగల్లు పంచాయతీ కార్యదర్శి కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధి వేతన దారులు త్రినాధ,అడవిరాముడు,జానకి, భాస్కరరావు,రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్లాస్టిక్ కోన్స్ ఏర్పాటు



**బొబ్బిలి, ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్లాస్టిక్ కోన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం సిఐ సతీష్ కుమార్‌తో పాటు ట్రాఫిక్ ఎస్ఐ వి.జ్ఞాన ప్రసాద్ వారి సిబ్బంది తో కలిసి బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నందు ప్రమాదాల నివారణ లో భాగంగా ట్రాఫిక్ రోడ్ ప్లాస్టిక్ కోన్స్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు.

# భవిత బాటకు భావం చెప్పేవి కళలే: వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** భవితబాటకు కళలు భాష్యం చెబుతాయని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.గురువారం ఉదయం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభావంతుల ప్రోత్సాహ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించటంతో పాటు జన జాగృతికి కళలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. విశాఖ జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతోమంది కళాకారులు ఉన్నారని ఎన్నో సందర్భాల్లో వుడా వి.ఎం.ఆర్.డి.ఏ వీరిని ప్రోత్సహించిందన్నారు ప్రభుత్వ పరముగా కళా కారులు కి తగిన సహకారం అందిస్తా మన్నారు... కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ విశాఖలో ఉన్న ప్రతిభావంతులను జిల్లా యంత్రాంగం మరింతగా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. గతంలో వలే స్థానిక ఉత్సవాల్లో ప్రాంతీయ కళా ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని వి జ్ఞప్తి చేశారు. కళా కారులు కి, జర్నలిస్ట్ లకు ఎప్పుడు తన పరిధి మేరకు సహకారం అందిస్తా మన్నారు.. సంస్థ ప్రధాన సలహాదారులు, అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వుడా ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలకు ఒక కమిటీ ఉండేదని ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభకు అవకాశాలు ఇచ్చేవారన్నారు. రాష్ట్రస్థాయి కళారత్న పురస్కారాలు వలె ప్రాంతీయ ప్రతిభను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం ప్రతిభా పురస్కారాలను అందించి ప్రోత్సహిస్తే మంచిదన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు యాద కుమార్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి. కే. రామేశ్వరి, ఈ టీవీ పాడుతా తీయగా సంగీత కళాకారులు కీరవాణి ప్రసాద్, ధనుంజయ, తాళ్లపాక సందీప్, పక్కి అరుణ్ సాయి, కరెమ్ మమత తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గిరిజన జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓలేసి ప్రసాద్, 35వ వార్డ్ శానిటర్ ఇన్స్పెక్టర్ సింగూరు సత్యనారాయణ లను ప్రణవ్ గోపాల్, గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు.

## పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు ఉపసంహరించుకోవాలి



**పార్వతీపురం , ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :** పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నాటినుండి నేటి వరకు 9సార్లు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు సగానికి సగం తగ్గిపోయినప్పటికీ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తామనీ ఒక ప్రక్క చెబుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించకపోవడం విచారకరమని అన్నారు.పెట్రోలియం ఉత్పత్తులైన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం అంటే ప్రజలు కొనే అన్ని నిత్యవసర సరుకులు ధరలు పరోక్షంగా పెంచడమేనని అన్నారు.ధరలు ఒక వైపు పెంచుతూనే ఆ భారం ప్రజలపై పడదనీ అబద్ధాలు చెప్పడం మరి ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు.తక్షణమే పెంచిన పెట్రోలియం ఉత్పత్తులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, నియోజకవర్గ నాయకులు ఈ వీ నాయుడు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ మండల కార్యదర్శి బీటి నాయుడు యువజన విభాగం నాయకులు ఎస్ కిరణ్ కుమార్ చీపురుపల్లి విజయ్ లక్ష్మి రాజు కిషోర్ పాల్గొన్నారు.

## రైల్వే లోకో పైలెట్లపై పని భారం తగ్గించాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** రైల్వే లోకో పైలెట్లపై పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు డిమాండ్ చేశారు. బొబ్బిలి సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ లోకో పైలెట్లకు విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా పని చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, తక్షణమే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైల్వే ఉద్యోగులపై పని భారం పెరగడం వలనే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. లోకో పైలెట్లకు విశ్రాంతి కలోంచి కాలకృత్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ రైల్వే సదస్సును ఈనెల 19న విశాఖలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఆయనతో సిఐటియు నాయకులు ఎస్.గోపాలం ఉన్నారు.

## ఎమ్మెల్యే బేబీనాయనకు వినతి పత్రం అందజేత



**బొబ్బిలి, ఏప్రిల్ 10: మేజర్ న్యూస్:** భారతదేశ సుప్రీమ్ కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయు నిమిత్తం రాష్ట్రాలకు అధికారాలు కల్పిస్తూ తీర్పు ఇచ్చినందున ఎస్సీ రెల్లి గ్రూపు కులాల వారు ధన్యవాదాలు తెలుపుతూ వారి యొక్క విన్నపాలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బేబినాయన కు గురువారం అందజేశారు.ఈ మేరకు ఎస్సీ రెల్లి గ్రూపు కులాల వారికి 13 భాషలు ఉండి, లిపి లేనటువంటి కులాలను ఈ వర్గీకరణలో వేరు చేయకుండా "ఎ" కేటగిరీ లో పెట్టి 5% వర్తింపజేయాలని కోరారు. ఈ 13 కులాల వారు కలిసి కట్టుగా ఉండి, ప్రభుత్వాలకు ఎన్నోసార్లు ఈ యొక్క వెనుకబాటు తనాన్ని గురించి తెలియజేస్తున్నామని అన్నారు.

## వారపు సంతల్లో పశువులకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యం కావాలి



వారపు సంతల్లో పశువులు, జంతు జీవాలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం కావాలని గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, జీవబంధు లోగిస రామకృష్ణ అన్నారు. మండలంలోని కంది వలస వారపు సంత ప్రాంగణంలో గో సంరక్షణ మండల కమిటీ సమావేశం గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు లోగిస రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మండల కమిటీ అధికారులకు వారపు సంతలో పశువులు మూగజీవులకు అందించాల్సిన సదుపాయాలపై చర్చించారు. ముఖ్యంగా వారపు సంతలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇలా చేయడం వల్ల మోసాలకు కళ్లెం వేయవచ్చునని ఆశాభావాన్ని రామకృష్ణ వ్యక్తం చేశారు. వారపు సంతలకు వచ్చే మూగజీవులకు సంతల్లో రాంపులను ఏర్పాటు చేయాలని, అలాగే నీటి తొట్టిలను కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారపు సంతలకు వచ్చే పశువులు ఆరోగ్యకరంగా ఉన్నాయా లేవా అన్నదానిపై పశు వైద్యాధికారులు ఆరోగ్య పరీక్షలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూగజీవుల విషయంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని ఈ సందర్భంగా లోగిస రామకృష్ణ పేర్కొన్నారు. అనంతరం మూగజీవులకు సంబంధించిన గో సంరక్షణ క్యాలెండర్ ను అధికారులతో కలిసి రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాద్, ఆర్ ఐ మాధురి, మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు, పశు వైద్యాధికారి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మా మొర ఆలకించండి


## సమస్యలపై ఏకరువు పెట్టు కున్న ఫీల్డ్ అసిస్టెంట్లు.!



**మెరకముడిదాం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తమ డిమాండ్స్ సాధనకు గానూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రామింగ్ అధికారి పి ఓ మరియు గొర్లె. బాస్కరరావు, ఇన్చార్జి ఎపీఓ అల్లెన. నరేంద్ర కుమార్ లకు గురువారం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి పత్రం సమర్పించారు. అయితే పి. ఓ, ఎపీఓ లు అందుబాటులో లేకపోవడం తో ప్రోగ్రామింగ్ అధికారి పి ఓ అనుమతితో ఆ వినతి పత్రాన్ని మండల పంచాయతీ విస్తరణ అధికారి అయిన ఇద్దెబోని. విశ్వనాథం కు అందించారు.ఆ వినతి పత్రం లో తమకున్న సమస్యలపై ఏకరువు పెట్టారు. ప్రధానంగా వేతనం 26,000 పెంచాలని డిమాండ్ చేశారు..మండల బదిలీలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అక్రమంగా తొలిగించిన ఫీల్డ్ అసిస్టెంట్ లను విధుల్లోకి చేర్చుకోవాలని, అర్హత, అనుభవం కలిగిన వారికి ప్రమోసన్ కల్పించాలని ఆ వినతి పత్రం లో పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్ళకి తలొగ్గి ఫీల్డ్ అసిస్టెంట్లను అక్రమంగా తొలగిస్తున్న విధానాన్ని ఆపాలని అందులో పేర్కొన్నారు. అలాగే కంపల్సరీ టార్గెట్ పని దినాల విధానాన్ని రద్దు చేయాలని, దీని వలన చిన్న పంచాయితీలు ఆ పనిదినాలును చేరుకోలేక పోతున్నాయని అందు కారణంగా చిన్న పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు కష్టానికి తగ్గ వేతనాన్ని పొందలేక పొగా ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి డిమోషన్ అయ్యే దాఖలాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ముఖ్యంగా తప్పనిసరి మేన్డేజ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. హెచ్ .ఆర్ పాలసి అమలు చేయాలని, ఎన్ ఎమ్ ఎమ్ యస్ యాప్ రద్దు చేయాలని సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందచేశారు.. ఈ కార్యక్రమంలో మండల క్షేత్ర సహాయకులు ప్రతినిధులు తో పాటు అన్ని పంచాయితీల ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

## లయన్స్ క్లబ్ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం లయన్స్ క్లబ్ అభివృద్ధికి మీరంతా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం స్థానిక లయన్స్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్.వి.డి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.చలపతిరావును ఎమ్మెల్యే దుస్సాలువ కప్పి, పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పనిచేసిన కార్యవర్గాలన్నీ లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం సంతోష్కర్మన్నారు. నూతన కార్యవర్గం కూడా వాళ్లను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేయాలని అన్నారు. లయన్స్ క్లబ్ కు కార్పోరేట్ నిధులను తీసుకొచ్చేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షులు డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పెద్దల, కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలు, అభిప్రాయాలతో, సమిష్టి కృషితో లయన్స్ క్లబ్ ను ఉత్తరాంధ్రలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి. చంద్రశేఖరరావు(బాబు), డాక్టర్ ద్వారపు రెడ్డి రామ్మోహనరావు, డాక్టర్ యాళ్ళ వివేక్, చుక్క భాస్కరరావు, డాక్టర్ భోగి ఈశ్వరరావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బి.ఎన్.బి.రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), పట్టణ ప్రముఖులు టిడిపి నాయకులు లయన్స్ క్లబ్ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

## మాకు ఉద్యోగ భద్రత కల్పించండి....!



**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఉద్యోగ భద్రత కల్పించి, మా యొక్క సమస్యలు ను పరిష్కరించాలని నియో జక వర్గం పరిధిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియోజక వర్గంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. 19 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమ వస్తుది వేతనం కింద రూ.26000 అందజేయాలని, మ్యాన్ డేస్ టార్గెట్ ను రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విధానాన్ని రద్దుచేసి అందరిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్

**నెల్లిమర్ల, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం కొండవెలగాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేయనున్న నేపథ్యంలో 11న విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనున్నట్లు విజయనగరం టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి త్రినాథరావు చెప్పారు. మొయింట్ నెన్స్ పనుల్లో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మలు కొట్టడం, సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఫలితంగా కొండవెలగాడ, చంద్రమ్మపేట, టెక్కలి, ఎల్ ఎన్ పురం, తుమ్మలపేట, చిన బూరాడపేట, పారసాం, గెద్దపేట, భూపాలపురం, ఆనందపురం, తాళ్లపూడిపేట, పెద బూరాడపేట గ్రామాలకు 11న ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంటవరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు

## సాంబన్నవలసలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్:** మండలంలోని మరుపెంట పంచా యతీ పరిధిలోని సాంభన్న వలస గ్రామంలో మంచినీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టడం జరుగు తుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు తెలిపారు. గ్రామంలో మంచి నీటి సమస్య లేకుండా ఉండేలా కొత్త బోరు నిర్మాణం చేపట్టనున్న ప్రదేశ మును మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంకర్రావుతో కలిసి గురువారం పరిశీలించారు.అనంతరం ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ కొత్త బోరుబావి నిర్మాణంతో గ్రామం లో పూర్తిస్థాయిలో మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుందని వెల్లడించారు. మంచి నీటి బోరుబావి నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను ప్రారంభిం చాలని జె ఈ గౌరీశంకర్రావుకు ఎంపీపీ రామారావు సూచించారు.

## గుమ్మలక్ష్మీపురంలో సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి 40 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తి చేసిన సిసి రోడ్డును గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మౌలిక వసతులలో భాగమైన రహదారు లకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో సీఎం చంద్ర బాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలా పరిపాలన సాగిస్తుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ రవి, ఎంపీడీవో సాల్మన్ రాజు, టిడిపి కన్వీనర్లు పాడి సుదర్శనరావు, కొండయ్య మరియు కూటమి నాయకులు వి.భారతి, కురుపామ్ ఏఎంసి చైర్మన్ కె.కళావతి, తదితరులు పాల్గొన్నారు.




## పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే, 14న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయా తేదీల్లో ఉదయం 9.00గం.లకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు సమర్పణ, అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి వేదిక, ఇతర ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో జిల్లా అధికారులతో పాటు ప్రజలు, లబ్ధిదారులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇందులో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజిలు వంటి మెగా చెక్కుల పంపిణీ ఉండాలని, వీటిని డీఆర్డిఎ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ యూనిట్ల పంపిణీ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, యూనిట్లు పంపిణీని ఆయా అధికారులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సంస్థ,వ్యవసాయ,పశుసంవర్ధక, విభిన్న ప్రతిభావంతుల శాఖల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, డిఐపిఆర్ఓలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎస్సీ సామాజిక వర్గానికి అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, డీఎల్డీఓ రమేష్ రామన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు అభినందనీయం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు అన్నప్రసాదం ఏర్పాటుకు బురద వెంకటాపురం (బి వి పురం) గ్రామా నికి చెందిన బొత్స శ్రీహరిరావు , ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభినందనీయమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్లు కొనియాడారు. మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతుల సహకారంతో గర్భిణీలకు అన్న ప్రసాదం కార్య క్రమం నిర్వహించారు. పి ఎం ఎస్ ఎం ఎ పథకం కింద ప్రతినెల మండలకేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటారు. తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీ లు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమా రు మధ్యాహ్నం మూడుగంటలు అవుతోంది. ఈవిషయం తెలుసు కున్న మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు,గౌరమ్మ మరి యు బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్నసమారాధన కార్యక్రమంను నిర్వ హించేందుకు ముందుకు వచ్చా రు. ఈమేరకు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిదేవసంస్థానం ఆధ్వ ర్యంలో అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు.ఈసందర్భం గా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లా డుతూ ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న గర్భిణీలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చేందుకు దాత అయినటు వంటి బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభి నందనీయమన్నారు. అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించ డం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ అభినందించారు.

# భవిత బాటకు భావం చెప్పేవి కలలే

### ప్రభుత్వ పరముగా ప్రోత్సాహమ జిల్లా కళాకారులకు సత్కారం



విశాఖ పట్నం, ఏప్రిల్. 10, మేజర్ న్యూస్: భవితబాటకు కళలు భాష్యం చెబుతాయని వి.ఎం. ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభావంతుల ప్రోత్సాహ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటా డుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించటంతో పాటు జన జాగృతికి కళలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. విశా ఖ జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతోమంది కళా కారులు ఉన్నారని ఎన్నో సందర్భాల్లో వుడా వి.ఎం. ఆర్.డి.ఏ వీరిని ప్రోత్సహించిందన్నారు ప్రభుత్వ పర ముగా కళా కారులు కి తగిన సహకారం అందిస్తా మన్నారు... కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీ ను బాబు మాట్లాడుతూ విశాఖలో ఉన్న ప్రతి భావంతులను జిల్లా యంత్రాంగం మరింతగా ప్రోత్స హించాల్సి ఉందన్నారు. గతంలో వలే స్థానిక ఉత్సవాల్లో ప్రాంతీయ కళా ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కళా కారులు కి, జర్నలిస్ట్ లకు ఎప్పుడు తన పరిధి మేరకు సహకారం అందిస్తా మన్నారు.. సంస్థ ప్రధాన సలహాదారులు, అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వుడా ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలకు ఒక కమిటీ ఉండేదని ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభకు అవకాశాలు ఇచ్చేవారన్నారు. రాష్ట్రస్థాయి కళారత్న పురస్కారాలు వలె ప్రాంతీయ ప్రతిభను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం ప్రతిభా పురస్కారాలను అందించి ప్రోత్సహిస్తే మంచిదన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు యాద కుమార్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి. కే. రామేశ్వరి, ఈ టీవీ పాడుతా తీయగా సంగీత కళాకారులు కీరవాణి ప్రసాద్, ధనుంజయ, తాళ్లపాక సందీప్, పక్కి అరుణ్ సాయి, కరెమ్ మమత తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గిరిజన జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓలేసి ప్రసాద్, 35వ వార్డ్ శానిటర్ ఇన్స్పెక్టర్ సింగూరు సత్యనారాయణ లను ప్రణవ్ గోపాల్, గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు.

# డ్రామా జూనియర్స్ సీజన్ 8 ప్రారంభం

ఆరిలోవ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ చిన్నారు ల్లోని ప్రతిభను వెలికితీస్తూ ప్రేక్షకాదరణతో విజయ వంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న, ప్రారంభం కానుందని , ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు.ప్రేక్షకులు హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైందని. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోందని. ఈ షో ను యాంకర్ సుధీర్ హోస్ట్ చేయనున్నారన్నారు. ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, నటి రోజా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారని జీ తెలుగు డ్రామా జూనియర్స్ 8 షో ద్వారా బుల్లితెరపై మొదటిసారిగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారన్నారు. ఇక, డ్రామా జూనియర్స్ సీజన్ 8 గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు జగపతి బాబు, ఆమని హాజరై చిన్నారుల్లో మరింత ఉత్సాహం నింపనున్నారన్నారు.

# ఇసుకకొండకు చైత్రపౌర్ణమి శోభ.

విశాఖపట్నం, ఏప్రిల్ 10.ఇసుకకొండపై వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంకు చైత్ర పౌర్ణమి శోభ వచ్చింది. శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయము తెల్లవారుజామున 2:30 గంటలకు తెరచి శ్రీ స్వామి వారి ఆరాదనాది కార్యక్రమాలు ముగించిన తరువాత ఉదయం 4 గంటలకు ద్వజస్తంభంకు పూజలు జరిపి స్తారు. అనంతరం ఉదయం 4:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మరియు సాయంత్రం 4:30 నుండి రాత్రి 10:30గంటల వరకు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పిస్తారు.1116రూపాయలు చెల్లించే భక్తులకు శ్రీ సత్యనారాయణ స్వామి వారిప్రత్యేక వ్రతములుఉదయం 7గంటలకు మొదలవుతాయి. ఉదయం 8:30 గంటలకు 516రూపాయలు చెల్లించే వారికి,ఉదయం 10:30గంటలకు 1116రూపాయలు చెల్లించే వారి కోసం వ్రతాలు చేస్తారు- కేజీహెచ్ వైపు నుండి ఆలయమునకు వచ్చు వాహన మార్గం మూసి వేయబడినందున పూర్ణ మార్కెట్ దయరాం స్వీట్స్ షాపు వద్ద నూతనంగా నిర్మించినటువంటి ఘాట్ రోడ్ నుండి మాత్రమే శ్రీ స్వామివారి ఆలయమునకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ ఎగ్జిక్యూటివ్



ఆఫీసర్ టి. రాజగోపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు పి. నరశింహమూర్తి ఆచార్యులు పేర్కొన్నారు.

# ఉత్తమ జర్నలిస్ట్ "మీనా కొణతాల" కు ఉగాది పురస్కారం



అక్కయ్యపాలెం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ప్రతి సంవత్సరం ప్రఖ్యాతి గాంచిన "ఉగాది పురస్కారాలను" విభిన్న విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన జర్నలిస్టులకు ప్రదానం చేస్తోం ది. 2024-25 సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాబి తాను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు.ఈ ఏడాది ఈ గౌరవానికి అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రక టించగా,వారిలో విశేషంగా నిలిచినవారు విశాఖపట్నం నకు చెందిన మహానేత వెబ్ ఛానల్ రిపోర్టర్,వాజీ ఛానల్ లైవ్ న్యూస్ ప్రజెంటర్ (సీనియర్) మరియు యాక్ట్ ఛానల్ న్యూస్ ప్రజెంటర్ సీనియర్ జర్నలిస్ట్ మీనా కొణతాల ఈనెల 12వ తేదీన స్థిరవారం విజయ వాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన న్యాయ నిపుణులు,భారత సుప్రీంకోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ చేతుల మీదుగా అవార్డును స్వీకరిం చనున్నారు,కొణతాల మీనా ప్రశంసలు అందుకుంటు న్నారంటే జర్నలిజం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, ఏళ్ళ తరబడి విలేకరిగా చేసిన సమర్పణతో కూడిన సేవలు, సహచరుల పట్ల ఉన్న మానవీయ దృక్పథం ఇవన్నీ కలిసి ఆమెకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు అర్హురాలుగా చేశాయి.కాగా,సామాజిక స్పృహ.చైతన్యం అంశాలు ప్రాతిపదికన ఈ అవార్డుకు కొణతాల మీనా ఎంపికయ్యారు.పత్రికా రంగాన్ని ఒక సేవావ్రతంగా పరిగణించి,వార్తను కేవలం ప్రచురించడమే కాకుండా, దాని వెనుక ఉన్న బాధను, సమస్యను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కొనసాగు తున్నారు. ఒక జర్నలిస్టుగా మాత్రమే కాక,విలేకరుల సమస్యలపై నిత్యం చిత్తశుద్ధితో పోరాడే నేతగా కూడా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది.నగరంలో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రూప్ ద్వారా ఎప్పటి కప్పుడు సమాచారాన్ని అందించడమే కాదు,వ్యక్తిగత అవసరాలకు అండగా నిలవడం,వారికి సకాలంలో సహాయం అందించడం వంటి విలువైన చర్యలతో ఎప్పుడూ ముందుండే వ్యక్తి కొణతాల మీనా.ఇలాంటి వృత్తినిష్ఠ, సేవా తత్వాన్ని గుర్తించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఈ అవార్డును ప్రకటించడంపై జర్నలి స్టు వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి."ఇది కేవలం ఒక పురస్కారం కాదు, వృత్తి పట్ల ఆమె కున్న ప్రేమకు దక్కిన గౌరవం,"అంటూ పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ అవార్డు ఆమె జర్నలిస్ట్ ప్రయాణంలో మరో మెట్టుగా నిలిచింది.జర్నలిస్టుగా మాత్రమే కాక,మాన వతావాదిగా వెలుగొందుతున్న కొణతాల మీనా కు మరెన్నో అవార్డులు రావాలని వృత్తి సహచరులు ఆకాంక్షిస్తున్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టుగా ఎం.లత కు ఉగాది పురస్కారాలు'



అక్కయ్యపాలెం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్,తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం'ఆధ్వర్యంలో 'ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు 2025 ఉత్తమ జర్నలిస్ట్అవార్డ్ కి, తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘంద్వారా విశాఖపట్నం నకు చెందిన ఎం. లతసీనియర్ జర్నలిస్ట్ ఆంధ్ర వాయిస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు (ఏపీఎం ఎఫ్)ఎంపిక అవ్వటం జరిగింది. ఈకార్యక్రమం ఈ నెల 12,వ తేదీన విజయవాడలో భారత సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిచేతుల మీదుగా అవార్డు తీసుకోవటం జరుగుతుందని తెలియజేసారు, ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు, నాయకులు లత కు శుభాకాం క్షలు తెలిపారు, తన కలంతోసమాజాన్ని మేల్కొ పుతూ,పీడిత ప్రజల గొంతుకలై నిలిచిన తెలుగు జర్నలి స్టులను గుర్తించిపురస్కారాలు అందించడం గొప్ప గౌరవం. ఇటువంటి ఆదర్శనీయ, మహత్తర ఆలోచనకు. .జీతాలు లేని జర్నలిస్టుల జీవితాల ఇళ్ళకు మామిడి తోరణాలు కట్టాలన్న ఆసంకల్పా నికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాంది పలికింది. నిప్పులాంటి నిజాలను నిలు వుటద్దంగా రాసి..ప్రజలముందు ఉంచిన మీ ప్రతిభకు ఫలితం, గుర్తింపు, గౌరవాన్నిఇవ్వాలని సంకల్పించింది. నిరంతర అప్రమత్తత, తత్పరతలతో, నిర్భీతితో, ఆశ్రితపక్షపాతానికి,అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకమైన వార్తలను సేకరించి ప్రజలకు, ప్రభుత్వానికిమధ్య వారధిగా...ఖచ్చితమైన సమాచార సారథిగా మీరు సమాజానికి అందించిన సేవలకుగాను మన 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో 'ఉత్తమ తెలుగుజర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' అందజేస్తున్నాము. అక్షర యోధులు అందరికీ శు భాంక్షలు.

# ఈరోజు ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చలివేంద్రం ఏర్పాటు

మేనేజర్, విశాఖపట్నం శ్రీ బి.అప్పలనాయుడు గారు, ఏపీఎస్ఆర్టీసీ ద్వారకా బస్ స్టేషన్ కాంప్లెక్స్ లో ప్రయాణికులకు సిబ్బందికి చలివేంద్రం ఏర్పాటు చేసి నారు. ఉత్తరాంధ్రలో ముఖ్య కోడలైన ద్వారకా బస్ స్టేషన్‌లో ఈ వేసవి కాలంలో ఈ చలివేంద్రము ఉం డునని తెలియజేసినారు. ఈ చలివేంద్రం మొదటగా ఏపీ ఎస్ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మొదలు చేస్తున్నావు అని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని బస్ స్టేషన్ లో కూడా విశాఖ జిల్లాలో ఈ చలివేంద్రులు ముఖ్య వేళల్లో ఉండునని దాతలు కూడా వచ్చి బస్ స్టేషన్ బస్టాపుల్లో కూడా చలివేంద్రియాలు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగకారిగా ఉం టాదని తెలియజేసినారు ప్రతి సంవత్సరము చలి వేంద్రియాలు ఏర్పాటు చేశారు విధంగా మిగతా దాతలు కూడా చేస్తే బాగుంటుందని తెలియజేసినారు ఈ సందర్భంగా ద్వారకా బస్ స్టేషన్ డిప్యూటీ సిటిఎం శ్రీ %+%. సత్యనారాయణ గారు, ఏటీఎం శ్రి పి బి ఎమ్ కె రాజు, సిబ్బంది సూపర్వైజర్స్ అందరూ పాల్గొన్నారు.



## సామవేద షణ్ముఖశర్మ ప్రవచనాలకు పోటెత్తిన భక్తులు



కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ )మండల కేంద్రమైన కొత్తూరులో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర దేవాలయంలో వసంత ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖ శర్మ ప్రవచనాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు ఆహ్వానం మేరకు, కొత్తూరు వచ్చిన షణ్ముఖ శర్మకు మహిళలు కోలాట నృత్య ప్రదర్శన,వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఆలయ మర్యాదల తో వేద మంత్రో త్సవాలతో స్వాగతం పలికారు. శర్మ ప్రవచనాలు ఆహుతులను మంత్ర ముగ్దుల్ని చేసాయి. మనం ఎన్నిరూపాల్లో పూజించిన భగవంతుడు ఒక్కడే ముక్తిని ప్రసాధిస్తాడని తన ప్రవచనాల్లో పేర్కొన్నారు. ప్రతిఒక్కరు సన్మార్గం లో నడచుకొని నిత్యం భగవంతుడ్ని ధ్యానిస్తే ముక్తి మార్గం కలుగు తుందని అన్నారు అంతకు ముందు వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం లో పలువుర్ని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమానికి స్వామీజీలు, పండితులు, మరియు వివిధ గ్రామాలనుండి విచ్చేసిన భక్తులు, మహిళలు హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తాడివలస ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ టి. అంకాల్ అన్నారు. గురువారం ఆమదాలవలస మండలంలోని బెలమాం గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలని అన్నారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేసి ఏటీఎం పిన్ కార్డు బ్యాంకు ఎకౌంటు వివరాలను అడిగితే అటువంటి వారికి వివరాలు చెప్పవద్దని సూచించారు. అటల్ పెన్షన్ యోజన పథకంలో 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తులు చేరితే వారి వయసును బట్టి ప్రతి నెల కొంత డబ్బులను చెల్లిస్తే 60 సంవత్సరాలు పైబడిన తరువాత నెలకు 1000 రూపాయలు నుండి 5000 రూపాయల వరకు పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఏటీఎం కార్డు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ గురించి వివరిస్తూ నగదు రహిత లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాన్ని 18 నుండి 50 సంవత్సరాల లోపు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఎవరైనా సహజ మరణం పొందితే 2 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు లోపు వయసు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి ?20 ప్రీమియం చెల్లించాలని ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే రెండు లక్షల రూపాయలు నామినీ కి అందించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మెన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ సొసైటీ ట్రాన్స్ఫర్మేషన్ సిబ్బంది చిగురుపల్లి. వెంకటేష్(చిన్ను)జిల్లా కోర్డనేటర్ ఎ . హరనాథ్ లీడ్ బ్యాంకు ఫెసిలిటీ లిటరేచర్ కౌన్సిల్ సువ్వారి రవి బాబు, వెలుగు సిఫ్ వి . పావని, బి. జగ్గమ్మ సిఫ్ఎల్ సిబ్బంది బొడ్డేపల్లి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ మందలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వెలసిన శ్రీ మందలమ్మ తల్లి ఆలయ 45వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. స్వస్తిశ్రీ చంద్రమాన విశ్వసవ నామ సంవత్సర పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ జరిపి, అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు బంకుపల్లి గోపాల శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి పూజలు ముగించారు. అనంతరం ఆలయం ఆవరణలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడంతో సుమారు 2000 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో గ్రామానికి చెందిన భక్తులు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ ను రద్దు వద్దు



ఆమదాలవలస, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్

ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అప్పగించవద్దని మున్సిపల్ యూనియన్ లీడర్ తాడి సంతోష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం విజయవాడలోని అలంకార్ సెంటర్ వద్ద నున్న ధర్నా చౌక్ వద్ద ఆప్కాస్ రద్దుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్కాస్ రద్దును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి తమ జీవితాలను అంధకారంలోకి నెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ఆప్కాస్ ను రద్దు చేస్తే తమ ఉద్యోగలను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కె తార్కేశ్వరరావు ఏ శ్రీనివాసరావు ఎన్ ఈశ్వరరావు పాల్గొన్నారు

# నరసన్న చెరువు నారాయణా..!

- బహిరంగంగా నలువైపుల ఆక్రమణలు.
- రాజకీయ ప్రోద్బలంతోనే ఆక్రమణల పర్వం.
- కాంప్లెక్స్ ఎదురుగా ఆక్రమణ తొలగింపులో ఉద్రిక్తత.



నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణం ప్రాంతంలో మరొక చెరువు నరసన్న చెరువు నారాయణ అర్పణం కానున్నది. చెరువు పరిసర ప్రాంతాలను పూర్తిగా ఆక్రమించుకుంటున్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువు ప్రాంతంలో ఆక్రమణలు భారీగా కొనసాగుతున్నాయి. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో చెరువు నలువైపులా ఆక్రమణల పర్వం జోరుగా సాగుతుంది. గత ప్రభుత్వంలో టాక్సీ స్టాండ్ కార్ స్టాండ్ పేరిట చెరువును పంచిపెట్టగా, ప్రస్తుతం ఆక్రమణలు కొందరు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో కొనసాగుతున్నాయని వీటిపై గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి తొలగింపు చర్యలు చేపట్టాలని నరసన్నపేట పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో ఆక్రమణ విపరీతంగా పెరిగిపోవడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమే అని మేధావి వర్గం ఆరోపిస్తుంది. విలువైన భూములు కబ్జాలో ప్రధాన వాటాదారులుగా అధికారులు రాజకీయ నాయకులు ఉన్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. పేదల ఆక్రమణలపై జులుం చూపిస్తున్న అధికారులు పెద్దల ఆక్రమణలవైపు దిష్టి సారించడం లేదని, మారుతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో బడా వ్యాపారవేత్తలు వంశధార కాలువలు, పంచాయితీ కాలువలు కబ్జా చేసి నిర్మాణాలు కొనసాగించినా వాటి జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పొట్టకూటి కోసం రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై చర్యల పేరిట వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. నరసన్నపేట పట్టణంలో ఆక్రమణలపై రాజకీయ ఒత్తిడి వల్ల అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. మేజర్ పంచాయితీ ఈ ఓ ద్రాక్షాయిని ప్రధాన రహదారి మార్గం ఆక్రమణ లపై దృష్టి సారించి తొలగింపు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా సోషల్ మీడియాలో ప్రధాన రాజకీయ పక్షానికి చెందిన నాయకులు ఫోటోలతో చేసిన ఫిర్యాదుల ఆధారంగా ఈవో ఆధ్వర్యంలోని పంచాయితీ సిబ్బంది స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలో రోడ్లపై ఉన్న అక్రమణాలను అడ్డుకునేందుకు గురువారం ఉదయం చేపట్టారు. అయితే కొంతమంది వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అక్కడికి చేరుకుని వివాదాన్ని సర్దుమనిగించారు. రోడ్లపై వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని పంచాయతీ అధికారులతో వాగ్వివాదాన్ని దిగారు. గత కొన్నేళ్లుగా వ్యాపారాలు నిర్వహించుకుంటూ పొట్ట పోసుకుంటున్నామని కొంతమంది రాజకీయ నాయకులు, వ్యక్తుల ప్రోద్బలంతో తమపై కక్షపూరిత తొలగింపు చర్యలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . మేజర్ పంచాయతీ అధికారులు మాత్రం దానికి సమాధానం గా ప్రధాన రహదారి ఆక్రమణ తొలగింపు మాత్రమే చేపడుతున్నామని ప్రజా అవసరాలు మేరకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ తొలగింపు ప్రక్రియను చేస్తున్నామని, పెరిగిన రద్దీ దృశ్య రోడ్లపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గ్రామపంచాయతీ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆక్రమణలపై ఈవో ద్రాక్షాయిని అన్నారు

## నివగాం సెక్టార్ లో పౌష్టికాహార పక్షోత్సవాలు.



కొత్తూరు ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ ) కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ పరిది నివగాం సెక్టార్ లో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు రక్త హీనత లేకుండా అన్ని పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల పరిది లో గల తల్లిదండ్రులు ఈ విషయం లో శ్రద్ద వహించాలని అన్నారు.పిల్లలు పౌష్టికాహార లోపం లేకుండా వారి తల్లిదండ్రులు శ్రద్ద వహించాలని కోరారు. ముఖ్యం ఈ నెల 8నుండి 22 వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో పౌష్టికాహార లోపం గూర్చి పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధి లో గల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఖ

## వంజంగిలో సీతారామస్వామి మందిర ప్రతిష్ట



ఆముదాలవలస రూరల్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి మందిర ఉత్సవ విగ్రహా యంత్ర ప్రతిష్ట మహెూత్సవం ఆమదాలవలస మండలంలోని వంజంగి గ్రామంలో శుక్రవారం నుంచి 13వ తేదీ ఆదివారం వరకు నిర్వహించబడునని ఆలయ పునర్ని ర్మాణ కర్త, జడ్పిటిసి బెండి గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఉదయం విగ్రహ ఊరేగింపు పతాక ప్రతిష్ట, నీరాజనం మంత్రపుష్పములు, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 12వ తేదీ శనివారం మంత్రజపములు, షోడశోపచార పూజలు, అష్టదిగ్బంధన, మూల మంత్ర వాహనములు నీరాజనాలు ఉంటాయన్నారు. ఆదివారం 13వ తేదీన జయాది హెూమములు మూలమంత్ర హెూమములు, నిజరూప, సర్వదర్శనములు శ్రీ సీతారామ కళ్యాణ పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు వివరించారు. కళ్యాణం చేయు దంపతులు కమిటీ వారిని సంప్రదించి పూజా సామాగ్రితో హాజరుకావాలని తెలిపారు



## ఎంఈఓల చొరవతో పెరుగుతున్న ప్రవేశాలు..

నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. విద్యాశాఖ సిబ్బంది ఉపాధ్యాయులు సహకారంతో ఉదయం ఏడు గంటలకే గ్రామాల బాధపడుతున్నారు. గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు ఏడో గంటకు చేరుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అందిస్తామని, మీ గ్రామ పాఠశాల బాధ్యత మీరందరూ తీసుకొని, మీ ఊరి పాఠశాల మనుగడ కోసం మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల చేత ప్రవేశ ఒప్పంద పత్రాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గురువారం ఉదయం ఏడు గంటలకు చెన్నాపురం గ్రామానికి చేరుకున్న మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్ఎంటిలో ఉపాధ్యాయులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. నరసన్నపేట మండలంలో పెద్ద ఎత్తున కొనసాగుతున్న స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా విద్యాశాఖ అధికారులు చూపుతున్న చొరవపై అన్ని వర్గాల నుండి ఆనందం వ్యక్తం అవుతుంది. పాఠశాలల పునర్నిర్మాణానికి నరసన్నపేట మండలంలో జరుగుతున్న కృషికి ఉపాధ్యాయ వర్గాలు సహకరిస్తూ మండల విద్యాశాఖ అధికారులతో ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో ప్రవేశాలు నిర్వహిస్తూ తమదైన శైలిలో నరసన్నపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో ప్రవేశాలు కొనసాగుతున్నాయి.

## త్రాగునీటికి ప్రత్యేక చర్యలు



మునగపాక ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ మండలంలో మూల పేట గ్రామంలో వేసవి దృశ్య త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ బి సెట్టి గంగప్పలనాయుడు తెలిపారు,గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పబ్లిక్ కొళాయిలకు సిమెంటు ఆరలను ( దిమ్మలు)ఏర్పాటు చేసి కొళాయిలకు కాంక్రీట్ తో దిమ్మలను ఏర్పాటు చేయడం జరిగింది పబ్లిక్ కొళాయిల దగ్గర కాంక్రీట్ అరాలను ఏర్పాటు చేయడంతో పాటు కొళాయి చుట్టూ ఉన్న వాటిని కూడా కాంక్రీట్ తోటి చేయడం జరిగింది వేసవికాలం దృశ్య త్రాగునీటిపై ఏప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ బి శెట్టి గంగా అప్పలనాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొల్లేటి గంగాధర్ వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ మొల్లేటి గోవిందరావు ఆడారి అమ్మాజీ కాండ్రేగుల శ్రీనివాసరావు విశాఖ డైరీ మాజీ అధ్యక్షులు కాండ్రేగుల నాగేశ్వరరావు గ్రామ పెద్దలు ఆడారి జగన్నాధ రావు ఆడారి నూకరాజు కాండ్రేగుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఏనుగు తునిలో పోషణ పక్వాడ కార్యక్రమం



కశికోట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: మండలంలోని ఏనుగుతోని గ్రామంలో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ వంశీ ప్రియ పాల్గొని మాట్లాడుతూ ఆకుకూరలు, చిరుధాన్యాలు వలన లభించే పోషకాలు గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్ వి ధనలక్ష్మి, ఆర్. కరుణ్ కుమారి, పాఠశాల హెచ్ఎం అప్పలనాయుడు, భారతి పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ : మండలం లో మేఘవరం పంచాయితీ సూరాడవానిపేట పాతమేఘవరం గ్రామాల్లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనులు మాజీ సర్పంచ్ పరపటి రాజశేఖర్ రెడ్డి తెలుగుయువత ఉపాధ్యక్షులు సూరాడ.రాయుడు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వంక సోమేష్, ధనరాజ్ నందుపిల్లి రామారావు, బైపల్లి కుమారస్వామి ,సిరిగిడి. కొండలరావు,కొండ భాస్కరరావు చెంచయ్య మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### రైతు సమస్యల పై స్పందించిన యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



పోలాకి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: పోలాకి మండలం బొద్ధం పంచాయతీ రైతుల సమస్యల పై సానుకూలంగా స్పందించిన యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. బుద్ధం పంచాయతీ రైతుల సమస్యల పై స్థానిక తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరిన పోలాకి జడ్పిటిసి, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగినాయుడు, మండల ముఖ్య నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ ను రద్దు వద్దు

ఆమదాలవలస, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అప్పగించవద్దని మున్సిపల్ యూనియన్ లీడర్ తాడి సంతోష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం విజయవాడలోని అలంకార్ సెంటర్ వద్ద నున్న ధర్నా చౌక్ వద్ద ఆప్కాస్ రద్దుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్కాస్ రద్దును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి తమ జీవితాలను అంధకారంలోకి నెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

# బడుగుల భవంతికి శుభారంభం

**నెరవేరిన అణగారిన వర్గాల కల**

**పూలే జయంతి రోజు ఆరంభానికి సిద్ధం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపుఅచ్చెన్నాయుడు**

**చొరవతో బీసీభనానికి మోక్షం**

**జిల్లా కేంద్రంలో ఐదేళ్లుగా నిర్వీర్యం అయిన భవనం**



శ్రీకాకుళం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్‌బీ జిల్లా కేంద్రంలో రూపుదిద్దుకున్న బీసీ భవనం ప్రారంభానికి ముస్తాబవుతుంది రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఇందుకు సంబంధించిన పనులు అన్నీ పూర్తి అయ్యాయి. 2014 – 19 మధ్య రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బీసీ భవనంకు రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అప్పుడు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది.కేవలం పది శాతం పనులే మిగిలిపోయాయి. ప్రభుత్వం మారిపోవడంతో.. భవనం నిర్మాణంలో భాగంగా మిగిలిన కొద్దిపాటి పనులకు కూడా నిధులు కేటాయించక జగన్ సర్కారు మీనామేషాలు లెక్కించింది. దీంతో కోట్ల విలువ చేసే భవంతి ఎటువంటి పురోగతి లేకుండా అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ కూటమి సర్కారు అధికారంలోకి రాగానే తన వంతు బాధ్యతగా నిధులు వెచ్చించి ఆధునిక వసతులతో ఈ భవంతిని అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు అచ్చెన్నాయుడు చొరవే కీలకం. ఆ రోజు బీసీ మంత్రిగా ఉన్నప్పుడు భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయించింది ఆయనే. ఇప్పుడు పెండింగ్ పనులు పూర్తి చేసి భవంతిని వినియోగంలోకి తెస్తున్నదీ ఆయనే. బడుగుల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త జ్యోతీరావు పూలే జయంతి. సందర్భాన భవంతి ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటే కీలక నాయకులంతా ఈ వేడుకకు తరలి రానుండడం శుభ పరిణామం. మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రజానీకం ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తోంది. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని ప్రశంసిస్తోంది

## గర్భం దాల్చిన నాటినుండి బలమైన పౌష్టిక ఆహారం అవసరం.

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ.**



నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ : తల్లి గర్భం దాల్చిన సమయం నుండి 9 నెలల వరకు బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమణమ్మ అన్నారు. పౌష్టిక పక్వాడే పక్షోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద పేట అంగనవాడి కేంద్రంతో పాటు వివిధ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ మొదట 1000 రోజుల నుండి గర్భం దాల్చిన సమయము నుండి రెండు సంవత్సరాల వరకు పిల్లలు సంరక్షణ పై శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. తల్లి గర్భం దాల్చిన తర్వాత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అలాగే నాలుగు సార్లు ఇంజక్షన్స్ కూడా తీసుకోవాలని ఆమె తెలిపారు.తల్లి గర్భవతి సమయంలో మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఆనందంగా ఉత్సాహంగా సంతోషంగా ఉండాలని గడ్డం సమయంలో ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్ర తప్పనిసరిగా తీసుకోవాలని అలాగే తగినంత విశ్రాంతి ఉండాలని రమణమ్మ తెలిపారు. బిడ్డ పుట్టిన సమయములో జాగ్రత్త ఊహించాలని, బిడ్డ పుట్టిన గంట తరువాత తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని ఆమె అన్నారు. పుట్టిన బిడ్డకు బీసీజీ, ఓపిడి, బి టీకాలు తీసుకోవాలని బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలని నీళ్లు కలిపిన పాలు ఇవ్వకూడదని పల్లెపాలు పుష్కలంగా ఉండటానికి సరియైన పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. బిడ్డకు ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ మెత్తగా చేసిన పౌష్టికాహారం పండ్లు కూరగాయలు గ్రుడ్డు పప్పు దినుసులు మాంసం లాంటిది ఇవ్వాలని దీనివలన బిడ్డకు మానసిక అభివృద్ధికి ప్రారణ కల్పిస్తుందని రమణమ్మ అన్నారు. పిల్లలకు ఊబకాయం తగ్గించడానికి ఆరోగ్యకర జీవని శైలి లాంటివి అలవాటు చేసుకోవాలని అన్నారు. కమ్యూనిటీ పదార్థ నిర్వహణ కార్యక్రమం సిఎంఎఎం ద్వారా పిల్లలలో పోషకాహార లోపాలను నివారించవచ్చునని చెప్పారు. లబ్ధిదారులు స్వయంగా తమ పేర్లను పోషణ ట్రాక్టర్ లో పేరు నమోదు చేసుకోవాలని రమణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం 15 రోజులపాటు పౌష్టికాహార పక్షోత్సవాలు విజయవంతం చేయడానికి అంగనవాడి కార్యకర్తలతో పాటు గర్భిణీ స్త్రీలు కూడా సహకరించాలని సూపర్వైజర్ రమణమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపేట, ముద్దాడ వీధి, బండి వీధి, కలివరపుపేట, తిరుమల వీధి, అంగన్వాడి కార్యకర్తలు గొల్లంగి పుణ్యావతి, బంటుపల్లె త్రిపుర సుందర బాలమణి, ముచ్చ.సంధ్యారాణి, ఆర్ సంధ్యారాణి, డోల మహాలక్ష్మి, ఆయాలు మాలతి ముద్దాడ భాగ్యవతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి నిధులతో పాడి రైతుల కల్లాల దగ్గర తాగునీటి చేతు బోరు ఏర్పాటు

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: మండలంలో వడ్డాది గ్రామంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు రాజనా వారి కల్లాల దగ్గర ఆయన నిధులతో త్రాగు నీటి చేతు బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోరుకు గురువారం ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పిటిసి రాంబాబు మాట్లాడుతూ వేసవిలో పాడే రైతులు వ్యవసాయ కల్లాలు దగ్గర త్రాగునీటికి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో జడ్పిటిసి నిధులతో మండలంలో ఎన్నో గ్రామాలలో బోర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ




కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, రజనా వారి కల్లాల దగ్గర ఉన్న పాడి రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## వడ్డాది జంక్షన్ లో చలివేంద్రం ప్రారంభించిన వైస్ ఎంపీపీ


బుచ్చియ్యపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :- మండలంలో వడ్డాది జంక్షన్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణ మూర్తి బుధవారం ప్రారంభించారు. తమ తల్లిదండ్రులు దొండా నారాయణ మూర్తి, సత్యనారాయణమ్మల జ్ఞాపకార్థం స్థానిక బివిన్ రోడ్డు పక్కన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిఏటా వేసవిలో వారు ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చే దిశగా చలివేంద్రం ఏర్పాటుచేసినట్లు తెలిపారు.తాగునీటి వసతిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి తాగునీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోవెల జనార్ధనరావు, దొండా గిరిబాబు, గోదావరయ్యదొర, సయ్యపురెడ్డి శ్రీనివాస్, అడపా వరహాలు బాబు, గుమ్మడి ప్రసాదు, తెప్పల నాగేష్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గాలమ్మ అమ్మవారి పండగ



పరవాడ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: ఈ బోనంగి పంచాయతీ బొడ్డపువానిపాలెం గ్రామ దేవత దుర్గాలమ్మ తల్లి పండగ మరియు గొర్లెవానిపాలెం గ్రామ దేవత బంగారుమాంబ అమ్మవారి పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు పండగల సందర్భంగా సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాద్ అమ్మవార్లను కుటమి నాయకులుతో కలిసి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈ బోనంగి సర్పంచ్ బొడ్డపు శ్రీనివాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న,బుగిడి రామ గోవిందరావు, మెడశెట్టి బాలాజీ నాయుడు,పైల దినేష్, నగిరెడ్డి చిన్నారావు, వెన్నెల నరసరావు, వర్రీ వరదేశి నాయుడు, పిల్లా శివకృష్ణ,గొర్లె సన్యాసినాయుడు మాస్టర్ , పోలిరెడ్డి దేవుడు, కోమటి కరుణ్ కుమార్ మరియు కూటమ నాయకులు పాల్గొన్నారు

## అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సయ్యపురెడ్డి సత్యనారాయణ




బుచ్చయ్యపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: మండలంలో వడ్డాదికి చెందిన సయ్యపురెడ్డి సత్యనారాయణ అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్న ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వడ్డాదిలో సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఏఐసిసి పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలకు, డిసిసి అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం వడ్డాది టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వడ్డాది, పరిసర గ్రామాలలో ఆయన పలు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

# మూగ జీవాలసంరక్షణ ప్రధాన ధ్యేయం

గాజువాక, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్

మూగ జీవాల సంరక్షణ ప్రధాన ధ్యాయం గా తమ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ గత సంత్సరం గా పని చేస్తుందని సొసైటీ ఫౌండర్ పొదిలపు ధరణి తెలిపారు. సొసైటీ ప్రథమ వర్షకోత్సవం సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షలు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పోస్టర్ రిలీస్ చేసి సొసైటీ సేవలను అభినందించారు. వీధి జీవాలకు, కుక్కలు, ఆవులు, పిల్లులు, పక్షులు అన్నింటిని ఆహారం, నీరు, వైద్యం తన శక్తి కొలది చేయడం ప్రశంశించారు. యువత ఇటువంటి సేవలకు ముందుకు రావాలని అన్నారు. ఫౌండర్ ధరణి మాట్లాడుతూ ఈ వేసవి లో అన్ని జీవాలకు నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు మూడు వేల మట్టి చిప్పలను ఎక్కడకక్కడ పెట్టి నీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తనకు తన స్నేహితులు అన్నివిధాలు గా సహకారం అందిస్తున్నారాన్ని అన్నారు. జీవాలకు వైద్య




సేవలు అందిస్తున్నామని అన్నారు. తన శక్తి మేర చేస్తున్నట్లు తెలి పారు. దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సేవలు మరింత విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, టీడీపీ నాయకులు గోమాడా వాసు, సోమునాయుడు, సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై వైయస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు శోచనీయం



### గాజువాక పోలీస్ స్టేషన్లో సిఐ పార్థసారథికి ఫిర్యాదు చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

గాజువాక, ఏప్రిల్ 10,మేజర్ న్యూస్

పోలీసులను బట్టలు ఊడదీసి కొడతానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అతడిని తక్షణమే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం ఆయన గాజువాక పోలీస్ స్టేషన్ సిఐ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ నిరంతరం చట్టాన్ని పరిరక్షించే పోలీసుల స్థాయిని తగ్గించేలా, ప్రజలలో చులకన భావం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం క్షమించే విషయం కాదన్నారు. సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ పనిచేసినప్పుడు ఒకవైపు అరాచక పాలన కొనసాగిస్తూనే పోలీసులపై విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చే వారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పోలీసులు చట్ట ప్రకారం విధులను నిర్వహిస్తుంటే వైయస్ జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. పోలీసులకు కూడా మనోభావాలు ఉంటాయని, కుటుంబాలు ఉంటాయనే విషయాన్ని వైయస్ జగన్ మరిచిపోయి ఇష్టానుసారంగా మాట్లాడడం ఎంత మాత్రం తగదన్నారు. ఒకవేళ పోలీసులు తమ విధులను బహిష్కరిస్తే.. శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంటుందో వైయస్ జగన్ సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పట్ల పోలీసులు తమ ఆవేదనను చెప్పుకోలేక పోయినా.. వారు ఎంత మదన పడుతున్నారో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోందన్నారు.అనంతరం గాజువాక సిఐ పార్థసారథి సాలువతో సత్కరించి పోలీసులపై తనకున్న గౌరవం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ చాటుకున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో వడ్లమూడి పూర్ణచంద్రరావు, బొల్లినేని వెంకటేశ్వరరావు, ఈ. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టకు ముహూర్తం

భీమునిపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : భీమునిపట్నంలో గల ప్రాచీన శివకేశవుల ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి భీమేశ్వర ఆలయ ధ్వజస్థంభం పూర్తిగా జీర్ణావస్థకు చేరుకున్నందున ఆలయ వంశపారంపర్య అర్చకులు ఏడిద శ్రీనివాస శర్మ ,ముహూర్తం నిర్ణయించారు. దాతలు గుగ్గిళ్ళ గురునాథ గుప్త మరియు వారి కుటుంబ సభ్యులు రామకృష్ణ, గుగ్గిళ్ళ కృష్ణ శాస్త్రి దానిని పునరుద్ధరించడానికి ధన సహాయం చేయడానికి ముందుకు వచ్చారని అర్చకులు తెలిపారు. శివకేశవుల ఆలయ ట్రస్టీ రొంపిచర్ల శింగరాచార్యులు, హిందూధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు, పట్టణ పురోహితులు మాధవశాస్త్రి, భీమిలి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమణ ప్రసాద్, అడిదం కిషోర్ ల సమక్షంలో మూహూర్త పత్రాన్ని రొంపిచర్ల శింగరాచార్యులకు అందజేశారు. ధ్వజస్థంభం జీర్ణోద్ధారణకు విశ్వావసునామ సంవత్సరం వైశాఖ బహుళ విదియ అనగా మే 14 , 2025 న చేయుటకు, అలాగే విశ్వావసునామ సంవత్సరం జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి అనగా జూన్ 8, 2025న ధ్వజస్థంభం ప్రతిష్టకు ముహూర్తం నిర్ణయించారు. ఈ సందర్భంగా



సింగరాచార్యులు, షణ్ముఖరావు మాట్లాడుతూ ధ్వజస్థంభం ప్రతిష్టకు దాతలు గుగ్గిళ్ళ గురునాథ గుప్త వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం చాలా గొప్ప విషయమని ఇది వారి పూర్వజన్మ సుకృతం అని వారికి ఆ భగవంతుడు అన్ని వేళలా తోడుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు బాల మస్తారు, కంచర్ల కామేష్, రాకోతు సింగులు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## జీరు పేట శ్రీ ఎల్లమ్మ తల్లికి పసుపు కుంకుమలు

భీమునిపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : జీరు పేట శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారికి గురు వారం పసుపు కుంకుమలు కల శాలతో ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. మహిళ లు, యువకులు, పెద్దలు అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్నారు.

## తోబుట్టువుల దినోత్సవం



భీమునిపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : చిట్టివలస ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు 2వ తరగతి విద్యార్థులకు తోబుట్టువుల దినోత్సవ ప్రాధాన్యతను గురించి వివరించారు. అక్కంటే ఆప్యాయత , అన్నంటే అనురాగం, చెల్లె అంటే అనుబంధం , తమ్ముడు అంటే ఆత్మ బంధం అని పాఠశాలలో ఉన్న అన్నదమ్ములు అక్క చెల్లెలను ఒకచోటకు చేర్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని తమ అనుబంధాన్ని చాటి చెప్పేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఒకరు బాధ పడితే మరొకరు కంటతడి పెడతారని నిజమైన తోబుట్టువుల బంధానికి ఇదొక నిదర్శనమని తెలియజేశారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...

దుంత్రిగుడ, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:- యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని వైసిపి మండల కార్యదర్శి మతం. శంకర్రావు అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ కోసంగి గ్రామ యువ తకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నేటి సమాజంలో చదువుతోపాటు ఆటపాటల్లోనూ క్రీడల్లోనూ కూడా యువత ప్రతిభ కనబరచాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దస్మి తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్




అరకులోయ,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర డిమాండ్ చేశారు.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారులు 1/70 చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయకపోవడం వల్ల ఆదివాసులకు అన్యాయం జరుగుతోందన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా1/70 చట్టం ఉల్లంఘన జరుగుతుందని ఆయన చెప్పారు.ఈ చట్టాన్ని అమలు పరచడంలో అధికార యంత్రాంగం శ్రద్ధ కనబరచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్ల 1/70 చట్టం లక్ష్యం నీరుగారి పోతుందని ఆయన పేర్కొన్నారు.పర్యాటక అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో గల సహజ వనరులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతున్నట్టు తెలుస్తోందన్నారు. ఆదివాసుల మనుగడకు విఘాతం కలిగించే కుట్రలను భగ్నం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన బిజెపి,టిడిపి ఈ తరహా కుట్రలు, ప్రయత్నాల విధానాలను విడనాడాలని,లేని పక్షంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై గిరిజనుల తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. జిల్లాలోని రంపచోడవరం కేంద్రంలో ఇటీవల వర్క్ షాప్ నిర్వహించిన పాలకులు ఈ ప్రాంతం సహజ సంపదను దారాదత్తం చేసేందుకు ప్రయత్ని స్తున్నట్టు తెలుస్తోందన్నారు.ఈనెలలో అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల. పవ న్ కళ్యాణ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ప్రకటిం చడాన్ని బట్టి1/70 చట్టం ఉల్లంఘన జరుగుతుందని, గిరిజన ప్రాంతంలోని సహజ వనరులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని ఆయన తెలిపారు.ఈ నేపద్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు గిరిజనులు సిద్ధంగా ఉండాలని కిల్లో. సురేంద్ర పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ నాయకులు కె. మగ్గన్న,పి.రామన్న,కె.రాము తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్న కాలనీ హత్య కేసు ముద్దాయి మహేష్ ను అరెస్ట్ చేసిన పట్టణపోలీసులు



నర్సీపట్నం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:

తేది 08.04.2025 న రాత్రి అయ్యన్న కాలనీలో తలుపులమ్మ తల్లి పండగ సందర్భముగా రాత్రి స్టేజ్ ప్రోగ్రాం లో స్టేట్ ముందు డాన్స్ వేసుకుంటున్న రుత్తల దుర్గాప్రసాద్ తన స్నేహితులు అయిన సాయి, భార్గవ్ లు మరికొంతమంది మరియు ముద్దయి అయిన చిత్రాడ మహేష్, అయ్యన్న కాలనీ డాన్స్ వేసుకున్న సమయంలో రుత్తల దుర్గాప్రసాద్ వారి తో చిత్రాడ మహేష్ గొడవపడినట్లు, రాత్రి 11 గంటలు సమయంలో అక్కడ పండగ బందో బస్తు చేస్తున్న పోలీస్ వారు మరియు పెద్దలు అందరు వారిని యొక్క గొడవ సద్దుమణిగించి అక్కడ నుండి పంపివేసినారు. అంతట ముద్దాయి అయిన చిత్రాడ మహేష్ అది మనసులో పెట్టుకొని ఎలాగైనా చంపుదామని నిర్ణయించుకొని వారి ఇంట్లో ఉన్న పదునైన చాకును పట్టుకొని, రాత్రి సుమారు 1:00 గం.ల సమయంలో దుర్గాప్రసాద్ అన్నయ్య ఇంటి ముందుకు వెళ్ళి దుర్గాప్రసాద్ తన స్నేహితులతో ఉండగా అది చూసి మరలా దుర్గాప్రసాద్ ను రెచ్చగొట్టి విధంగా ఇష్టం వచ్చినట్లు తిట్టి. అతను ఇంటి వద్ద దుర్గాప్రసాద్ యొక్క ఎడమ చాతి, చాతి మధ్య భాగమున 3 సార్లు పొడిచినాడు, అదే సమయంలో అతని స్నేహితుడు షణ్ముఖ్ సాయి తనని అడ్డుకొనే ప్రయత్నం చేయగా అతనిని కూడా తన కడుపు భాగంలో, తొడ పైన పొడిచి గాయపరిచినాడు. అంతట మృతునిని వెంటనే. శ్రీ హర్ష ఎమర్జెన్సీ కేర్ నర్సీపట్నం తీసుకోని వెళ్ళగా డాక్టర్ అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. తేది 09.04.2025 న ఉదయం ఈ ఘటనకు సంబంధించి మృతుని తల్లి నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా దానిపై, ఇన్స్పెక్టర్, నర్సీపట్నం టౌన్ క్రైమ్ నెంబర్ 75/2025 %బ/ం 103(1), 118(1) దీచీూ ాూష్ .దీనిపై దర్యాప్తులో భాగంగా ఇన్స్పెక్టర్, నర్సీపట్నం టౌన్ పోలీస్ మరియు వారి సిబ్బంది కలసి తేది 10.04.2025 న ముద్దాయిని అయిన చిత్రాడ మహేష్, %ూ/శీ% సత్తిబాబు, 24 సం.లు %=/శీ% అయ్యన్న కాలనీ, నర్సీపట్నం టౌన్ ను ఈ అయ్యన్న కాలనీ జంక్షన్, చింతపల్లి రోడ్డు వద్ద అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి హత్య చేయడానికి ఉపయోగించిన చాకు ను స్వాదినపరుచుకున్నాం. అదేవిధంగా ముద్దాయి పై నర్సీపట్నం టౌన్ పిఎస్ లో పాత కేసు కూడా ఉంది. తదుపరి జుడిష్యల్ రిమాండ్ నిమిత్తం గౌరవ %ూజీఖీజవీ%, నర్సీపట్నం హాజరుపరుస్తాము అని అని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు ట్రైని డిఎస్పి చైతన్య పాల్గొన్నారు

# గ్రామీణ పేదల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం



వి మాడుగుల మేజర్ న్యూస్

కేంద్రం ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హమి కూలీలు పొట్ట కొడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహామూర్తి పేర్కొన్నారు గురువారం మాడుగులలో విలేకరులతో మాట్లాడారు,కేంద్ర నుండి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సింది రూ.2,030 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు,మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఏడాది మార్చి 21 నాటికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు రావలసిన బకాయి అక్షరాల రూ.26 వేలకోట్లుబకాయి లు ఉన్నాయని.అందులో ఆంధ్రప్రదేశ్ కు రావలసిన బకాయి రూ.2,030 కోట్లుఅని తెలిపారు. ఈ మొత్తంలో కార్మికుల వేతనాలు కింద రూ.1,5277.0 కోట్లు, సామాగ్రి, పాలనా పరమైన ఖర్చుల కింద రూ.10,820.23 కోట్లు ఇవ్వాల్సి వుంద ని తెలిపారు కూలీలు బకాయిలు గురించి ఎప్పుడు అందోళ న చేసిన, రాష్ట్రాలు ఇంకా పద్దులు సమర్పిం చలేద ని సాకులు చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఈ విషయానికి సమాధానం ఇవ్వకుండా తప్పించుకుం టోంద ని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బదులుగా కేంద్రం చెల్లింపులను నిలుపు చేస్తోందని దీనివల్ల గ్రామీణ కార్మికుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటోందిఅన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం రాష్ట్రాలకు కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు 26,097.23 కోట్లుగా వుందని అన్నారు బిజెపి పాలిత 'డబుల్ ఇంజన్' రాష్ట్రాల్లో కూడా పెద్ద మొత్తాల్లో నే బకాయిలు పెండింగ్ లో వున్నాయని ఆ రాష్ట్రాలు కూడా ఇంకా పద్దులు అంద చేయలేదనే వాదన నే కేంద్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న అన్నారు, ఇంత పెద్ద మొత్తాలను విడుదల చేయడంలో ఇలా జాప్యం చేస్తుందని తెలిపారు దీని వల్ల ఉపాధి హమి కూలీలు సకాలంలో వేతనాలు చెల్లింపులు లేక తీవ్రంగా ప్రబావం చూపుతుందని తెలిపారు ఫలితంగా గ్రామీ ణాభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకం కలుగుతోందని అన్నారు నిరుపేద లై న గ్రామీణ కూలీల వేతనాలను ఇలా నిలుపుచేయడమనేది పెద్ద సవాలుగా మారుతోందని అగ్రహం వ్యక్తం చేశారు భారతదేశం ఆర్థిక అగ్రశక్తిగా ఆవిర్భవిస్తోందని కేంద్ర ప్రభుత్వం ఒక పక్క గొప్పలు చెప్పుకుంటోందని. కానీ, మరోపక్క కోట్ల మంది పేద కూలీలకు జీవనాడి గా వున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు అవసరమైన నిధులను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోంద ని తెలిపారు. 'ఉపాధి' చట్టాన్ని దెబ్బ తీయాలనే ఇలా వేతనాలు చెల్లింపులను ఉద్దేశ్యపూర్వకంగా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని తెలిపారు, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించి,కూలిల కు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వాలని వెంటనే బకాయిలు చెల్లించాలనలి

# నర్సీపట్నం పెద్ద చెరువును ట్యాంక్‌బండ్ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం :

**రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



నర్సీపట్నం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:

నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 6వ, 7వ, 9వ వార్డుల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన 7 పనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సతీమణి చింతకాయల పద్మావతి , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వరుసగా నాలుగో రోజు కూడా పాల్గొన్నారు. ప్రతి వార్డులో స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది. వార్డు వాసులు పెద్దఎత్తున హాజరై అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు.మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు శంకుస్థాపన అనంతరం చింతకాయల విజయ్ గారు మాట్లాడుతూ, ఏడవ వార్డు తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు. మూడు వార్డుల కలిపి సుమారు రూ.54 లక్షల విలువైన పనులకు నిధులు కేటాయించామని, ఒక్క ఏడవ వార్డులోని ఒకే ఒక్క రోడ్డుకు రూ.46 లక్షలు కేటాయించామని, త్వరలోనే అక్కడ కూడా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.గత ప్రభుత్వంలో కొబ్బరికాయ కొట్టే కార్యక్రమాలకే పరిమితమైందని, కానీ తమ ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిన ప్రతీ పనిని పూర్తి చేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు గత 8 నెలల కాలంలో రూ.20 కోట్లు అభివృద్ధి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చనున్నట్లు పేర్కొన్నారు.మున్సిపాలిటీ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఖాళీ స్థలాలు చెత్తతో నిండిపోయి డంపింగ్ యార్డుల్లా మారుతున్నాయని, వర్షాకాలంలో వాటిలో నీరు నిలిచి చెరువుల్లా తయారవుతున్నాయని తెలిపారు. దీనివల్ల పక్కన నివసించే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, స్థల యజమానులకు మున్సిపాలిటీ తరఫున నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను ఒక పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయనున్నట్లు కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇన్‌ఛార్జ్ మార్కెట్ రాజా, మల్ల నాగేశ్వరరావు, సూరిబాబు, 7వ వార్డు కౌన్సిలర్ రావాడ లక్ష్మి, రావాడ నాయుడు, ఇతర వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషకాహారం పై శ్రద్ధ తీసుకోవాలి ఐసిడిఎస్ పి.ఓ శ్రీదేవి



ఆనందపురం ఏప్రిల్10 మేజర్ న్యూస్

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహార పక్ష వారోత్సవాలలో భాగంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పిల్లల పుట్టిన రెండు సంవత్సరాల వరకు పోషకాహారం తీసుకునే విధంగా అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు ముఖ్యంగా ఆకుకూరలు విటమిన్ టాబ్లెట్లు తీసుకోవాలన్నారు ప్రతి గ్రామంలోనూ అంగన్వాడీ కార్యకర్తలు వీటిపై ప్రచారం చేసి బాలింతలు , పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి అవగాహన పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేఖవాణి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సహనాజ్ సాదియూ,సి హెచ్ ఓ శ్రీను, కృష్ణమోహన్ అంగన్వాడి కార్యకర్తలు కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఎస్సై పి రామారావు

గొలుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్

గొలుగొండ పోలీస్ స్టేషన్ అధికారి పిరామారావు లక్ష్మివారం నాడు గొలుగొండలో వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫారం పరిమితి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించకూడదని రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి డ్రైవింగ్ నిబంధనల గురించి ఆటో డ్రైవర్లకు తగు సూచనలు ఇచ్చారు



# కోరాడకు కన్నీటి వీడ్కోలు పలికిన ప్రముఖులు

ఆనందపురం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం మాజీ మార్కెట్ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు కోరాడ నాగభూషణం మృతి అందరిని కృంగదీసింది ఈయన గత రెండు రోజులుగా విశాఖలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 4వ అంతస్తు పై నుండి దూకి బలవత్ మరణానికి పాల్పడ్డాడు ఈయన మరణానంతరం ఆనందపురం మండల పరిసర ప్రాంతాల నుండి అనేకమంది ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించేందుకు తరలివచ్చి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యాయము అయ్యారు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



నాగభూషణరావు పార్థవ దేహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే కరి సీతారాము నియోజవర్గ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు నివాళులు అర్పించారు

# పాలిటెక్నికల్ కోచింగ్ఉచితగా సద్వినియోగ చేసుకోండి



## ఎస్సై వై తార్కేశ్వరరావు

గొలుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్

... గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావురీసెంట్ గా పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థి విద్యార్థినిలకు ఎస్ఐ తారకేశ్వరరావు గారి చొరవతో ఏ ఎల్ పురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుర ఎంపీపీ స్కూల్ నందు పాలిటెక్నికల్ కోచింగ్ ప్రతిరోజు మూడు .3. గంటలకు ఉత్తమ అధ్యాపకులు చేత ఫ్రీగా కోచింగ్ చెప్పబడుతుంది. కావున ఇంట్రెస్ట్ ఉన్న విద్యార్థి విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరు.. ఎస్సై వై తారకేశ్వరరావు తెలియపరిచారు

## ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం నిషేధం

బుచ్చియ్యపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:- మండలంలో వడ్డాది దొరబాబు కాలనీలో ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన గ్రామ కంఠం స్థలాన్ని అమ్మకం చేపట్టారని ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్, జనసేన సీనియర్ నేత అడపా నరసింహమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ ఆరోపించారు. గురువారం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 1999లో సర్వేనెంబర్ 49లో 3 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి కేటాయించారు. సంబంధిత స్థలంలో భవనం కట్టుకొని సంఘ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలుగా అప్పటి ప్రభుత్వంలో ఏపీటీఎఫ్ సంఘం పేరిట పట్టా మంజూరు చేశారన్నారు. సంబంధిత స్థలాన్ని ఇటీవల స్థానికంగా ఓ ప్రైవేటు వ్యక్తికి ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు అమ్మకం చేపడుతున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయ



సంఘానికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం నిషేధం అన్నారు. ఒకవేళ భవనం నిర్మించకపోతే ఆ స్థలాన్ని పంచాయితీకి అప్పగించాలని ప్రజాప్రయోజనాల కోసం వినియోగిస్తామన్నారు. ఎవరైనా ఈ స్థలాన్ని కొనినా, అమ్మినా చెల్లుబాటు కాదు అన్నారు. ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు భవనం నిర్మించుకోకపోతే స్థలాన్ని తక్షణమే పంచాయితీకి అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్.మాధవరావు, ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, తలారి శంకర్, అక్కిరెడ్డి కనక, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలి

## మాజీ ఎంపీపీ రామక్రిష్ణ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: విశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవం, అర్హతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అన్నారు. గురువారం మండలం తిలారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని ర్యాలీ నిర్వహించారు. బడిఈడు పిల్లలు ఉన్న ఇంటింటి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సంక్షేమం, విద్య, తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారుతుందని, ఒక్కో తరగతికి ఒక్కో ఉపాధ్యాయులు



ఉంటారని, విద్యార్థులకు మరింత మెరుగైన భోధన అందుతుందని రామక్రిష్ణ వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులను పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ఏఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గాలమ్మ అనుపు మహోత్సవం

గాజువాక, ఏప్రిల్ 10 ,మేజర్ న్యూస్:పెంటమ్మ పండుగ మహోత్సవల్లో భాగంగా గురు వారం దుర్గాలమ్మ అమ్మవారి పండుగ అనుపు మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి పెంటమాంబ గుడి ఆవరణలో ఉన్న దుర్గాలమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పెద్దలు ఆధ్వర్యంలో పూజ మహోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు కూలిన కొబ్బరి చెట్టు తప్పిన ప్రమాదం



రావికమతం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: మండలంలో గుడ్డిప గ్రామంలో గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు కొబ్బరి చెట్టు కూలి పెను ప్ర మాదం తప్పింది. కమ్యూనిటీ హాలుకు పక్కన ఉన్న కొబ్బరి చెట్టు తీవ్రమైన ఈదురు గాలులకు కొలిపై పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో తీగలకు కలిపి ఉన్న విద్యుత్ స్థంభం విరిగిపడింది .పెద్ద శబ్దం తో కూలిన చెట్టుకు గ్రామస్తులు ఆందోళన చెందారు. విరిగిపడిన చెట్టుకు రెప్పపాటు దూరంలో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ ఉంది దీనిపై చెట్టు కూలిన ఎడల భారీ ప్రమాదం సంభవించేదని గ్రామ స్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం వార్త తెలు సుకున్న సర్పంచ్ గణేశ్వర్ రావు హుటాహుటిన కూలిన చెట్టును తొలగించి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. విరిగిన విద్యుత్ స్థంభం స్థానంలో కొత్తది అమర్చేం దుకు విద్యుత్ శాఖ అధికారులకు తెలియపరిచాలని సర్పంచ్ గణేష్ చెప్పారు



## ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

పలాస,ఏప్రిల్ 10మేజర్ న్యూస్.

ఆర్టీసీ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి,సర్క్యులర్ 1/2019 ను తక్షణమే అమలు చేయాలని నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు.పలాస ఆర్టీసీ డిపో వద్ద గురువారం ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్ లు,అక్రమ రిమూవల్స్ ను ఆపాలన్నారు.గత నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని కోరారు. నాన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇహెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.114 జీవో లో పొందు పరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 నుంచి 400 వరకు పెంపుదల చేయాలన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు చెల్లించాలని,తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని డిమాండ్ చేశారు. డిపోట్షన్లను యధావిధిగా కొనసాగించాలని, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ లు మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు పినకాన.వాలి,డి ఎల్ నారాయణ,ఎ వి రావు,టి డి రావు,టి పార్వతీశం,ఎన్ నారాయణ,వై అప్పయ్య హెచ్ వి మూర్తి,డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాజీ మంత్రి సీదిరి పరామర్శ.



పలాస,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్.

కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రపుకొత్తూరు మండలం రాజాం పంచాయితీ మాజీ సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధి పిట్ట రామారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం ఆసుపత్రికు వెళ్ళి ఆయనకు పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనారోగ్య బాధితుడికి అధైర్య పడవద్దని ధైర్యాన్ని కల్పించారు. ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేస్తే తక్షణమే సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.ఆయనతో పాటు మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు దువ్వాడ రవి కుమార్, పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

## చాపర మార్కెట్ ఆశీల వేలం పాట ఖరారు

మెలియాపుట్టి. ఏప్రిల్ 10. మేజర్ న్యూస్.....



మెలియాపుట్టి మండలం చాపర గ్రామ పంచాయతీ సంబంధించిన మార్కెట్ ఆశీల వేలం పాట ఖరారయ్యింది. గురువారం చాపర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోసి రామారావు ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మార్కెట్ ఆసీల వేలంపాట నిర్వహించారు. మొదటగా ప్రభుత్వం వారి పాట రూ.1,16,000 ఖరారు చేసి పాటను అధికారులు ప్రారంభించగా గేదెల కృష్ణారావు రూ. 1,68,100 సొంతం చేసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చింతల అప్పారావు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# డివిజన్ యొక్క ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలు,

విశాఖపట్నం మేజర్ న్యూస్ అనంతరం డీఆర్ఎం కార్యాలయంలో బ్రాంచ్ అధికారులతో కలిసి వాల్టెయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రాతో డాక్టర్ శ్రీవాస్తవ సమావేశం నిర్వహించారు. డివిజన్ యొక్క ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలు, ముఖ్యంగా నాన్-ఫేర్ రెవెన్యూ ప్రాజెక్ట్‌లు మరియు ఇతర వినూత్న నమూనాలను సమీక్షించడంపై సమావేశం దృష్టి సారించింది. వాల్టెయిర్ డివిజన్ ఈ డొమైన్‌లో వారి కార్యక్రమాలు మరియు విజయాలను ప్రదర్శించే వివరణాత్మక ప్రదర్శనను కూడా అందించింది.కె.



సందీప్‌కె సందీప్‌సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌సవరించబడింది

# బలవంతపు తీర్మానాలతో ఊరి బడి ఉసురు తీయొద్దు.

**-జిల్లా విద్యాశాఖాధికారికి యుటిఎఫ్ వినతి.**

నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :

పాఠశాల యాజమాన్య కమిటీల (ఎస్ఎంసి) బలవంతపు తీర్మానాలతో ఊరి బడి ఉసురు తీయొద్దని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారికి యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేస్తున్నదిఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు లండ బాబూరావు, బమ్మిడి శ్రీరామమూర్తి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో 117ను ప్రవేశపెట్టి, ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వార ప్రాథమిక విద్యా రంగాన్ని చిన్నాభిన్నం చేసిందని, అప్పుడు ప్రతిపక్ష హెూదాలో ఉన్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని గగ్గోలు పెట్టడంతోపాటు, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో 117 ను రద్దుచేసి, ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోగా, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జీవో 117 ను భేషరతుగా రద్దు చేయకపోగా, ప్రైమరీ మోడల్ స్కూల్స్ ను ఏర్పాటు చేసే సాకుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తూ ఊరి బడి ఉసురు తీస్తున్నారని విమర్శించారు. పంచాయితీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా 13,225 పంచాయతీలు ఉండగా కేవలం 7 వేల పంచాయతీలలో మాత్రమే మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో వెల్లడి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఐదారు కిలోమీటర్లు ప్రయాణం చేసి చదువుకునే అవకాశం ఉన్నదా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలు పేదలను ప్రభుత్వ విద్యకు దూరం చేసే కుట్రగా వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్య కమిటీల తీర్మానం లేకుండా ఒక్క పాఠశాలను కూడా విలీనం చేయబోమని పలుమార్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని, అయితే అందుకు భిన్నంగా యాజమాన్య కమిటీల ద్వారా బలవంతంగా తీర్మానాలను చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ మోడల్ ప్రొఫార్మాను రూపొందించి అందులో పాఠశాల యాజమాన్య కమిటీల సంతకాలు చేయించాలని ఉపాధ్యాయులను బలవంత పెట్టడం దుర్మార్గమైన చర్యగా వారు పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలను చూస్తే ఉపాధ్యాయుల భుజాల మీద తుపాకులు పెట్టి ప్రభుత్వ పాఠశాలలపై గురిపెడుతున్నట్లుగా ఉందని వారు తీవ్రంగా విమర్శించారు. మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి, ఊరి బడిని ఊరికి దూరం చేసే చర్యలకు మాత్రం వ్యతిరేకమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలన్నారు. విద్యావేత్తలు, మేధావులు, ఉపాధ్యాయ,విద్యార్థి సంఘాలతో చర్చించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. విలీన విద్య పేరుతో పేదలకు విద్యను దూరం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఉద్యమిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త ఉండాలి

శ్రీకాకుళం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 2047 విజన్ ద్వారా ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్న దృక్పథంతో అమలు చేస్తున్న కార్యక్రమాలకు అందరు సహకారం ఉండాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో డిఆ ర్ డీఏ అధికారులు మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శాఖ ద్వారా రైతాంగానికి అలాగే మత్స్యకారులకు చిన్న పరిశ్రమలకు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్నారు. అదేవిధంగా స్వయం ఉపాధి పథకాలకు, రుణాల ద్వారా పనిముట్ల పంపిణీ చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న యువత పారిశ్రామిక యాత్రని దానికి అధికారులు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రైల్వే గేటును ఢీ కొట్టిన లగేజ్ వ్యాన్.



పలాస,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్.

కాశీబుగ్గ రైల్వే గేటును గురువారం లగేజ్ వ్యాన్ డీ కొట్టింది.దీంతో ఇరువైపులా వందల సంఖ్యలో వాహనాలను నిలిచిపోయాయి. ఎండ తీవ్రతకు వాహన చోదకులు నానా ఇబ్బందులు పడ్డారు.వ్యాను ఢీ కొనడంతో రైల్వే గేటు విరిగిపోయింది.చినబడాం నుంచి కాశీబుగ్గ వైపు లగేజ్ వ్యాన్ వస్తుండగా అదే సమయంలో గేటు వేస్తుండడం తో ఈ ఘటన చోటు చేసుకుంది.రైల్వే గేటు విరిగి పడిపోవడంతో రైల్వే అధికారులు అప్రమత్తం అయ్యారు.పాడైన రైల్వే గేటును తొలగించి కొత్త రైల్వే గేటు ఏర్పాటు చేశారు.ఆ సమయంలో రైల్వే గేటుకు ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి.ఆ సమయంలో వేడి ఎక్కువగా ఉండడంతో వాహన చోదకులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## అభివృద్ధి పనులకై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే బగ్గు వినతి..

– రాజుల చెరువు ఆధునికరణ.

నరసన్నపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ :శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి వెలగపూడి, ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో గల ముఖ్యమంత్రి క్యాంప్ కార్యా ల యం నందు ముఖ్య మంత్రి నా రా చంద్రబాబు నాయుడు మర్యా ద పూర్వకంగా గురువారం కలిసి నియోజకవర్గం లో గల మే జరు సమస్యల పై వినతి పత్రా నందిం చారు.నరసన్నపేట పట్ట ణంలో గల, ఏరియా హాస్పి టల్ అభివృద్ధి, రాజుల చెరువు ఆధు నికర, ఇం డోర్ స్టేడియం మొదలగు అం శాలపై సీఎం చంద్రబాబు నా యుడుకు వివరిం చిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ తక్షణమే సమస్యలు పరిష్కరిస్తానని, అవస రమైన నిధులు మంజూరు చేసి నరసన్నపేట నియోజకవర్గ అభి వృద్ధి తన వంతు సహాయం అంది స్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలియజేశారు.

### ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన అమ్మఒడి స్కూల్

టెక్కలి మేజర్ న్యూస్:10

వేసవి దృష్ట్యా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలకు ఒం టిపూట బడులు నిర్వహిం చాలని ప్రభుత్వం ఉత్తరాలు జారీ చేసి నప్పటికీ టెక్కలి లో ఉన్నటువంటి అమ్మఒడి ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫుల్ డే క్లాసులు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయ కులు పాఠశాలను సందర్శించగా పాఠశాలలో క్లాస్ నిర్వహిస్తున్నారని తేలడం జరిగింది.. దీనిపైన యాజ మాన్యానికి ప్రశ్నించగా క్లాసులు కాదని స్టడీ హవర్స్ నిర్వహిస్తు న్నామని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.. దీనిపైన ఎంఈఓ 1 తులసీ రావు గారికి ఫిర్యాదు చేయగా ఎంఈఓ గారు తక్షణమే స్పందించారు. టెక్కలిలో ఉన్న టువంటి ప్రభుత్వ మరియు ప్రైవే టు పాఠశాలలకు నోటీస్ జారీ చే శామని చేసినప్పటికీ క్లాసులు ఎలా నిర్వహిస్తున్నారు అని ప్రశ్నించడం జరిగింది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంవల్ల పిల్లలకి ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు షోకేస్ నోటీసులు అందజేస్తామని హెచ్చరించడం జరిగింది..

## మంచిపల్లి సత్యవతి జాతీయ పురస్కార ప్రధానం

**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్** : సాహితీ లహరి, పార్వతీపురం, మంచిపల్లి సేవా సంస్థ వారు ప్రతీ సంవత్సరం ఇచ్చే మంచిపల్లి సత్యవతి జాతీయ ఉగాదిపురస్కార ప్రదానోత్సవం ఈనెల 13వ తేదీ స్థానిక సూర్య పీఠం ఆస్థాన మండపంలో జరుగుతుందని సాహితీ లహరి వ్యవస్థాపకులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, బాల సాహిత్య నిలయం వ్యవస్థాపకులు మంచిపల్లి పార్థసారథి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం 14 సంవత్సరాలుగా ఈ శ్రీమతి మంచిపల్లి సత్యవతి జాతీయ ఉగాది పురస్కారాలు ఇస్తున్నాం అని శ్రీరాములు తెలిపారు ఈ పురస్కారాలు గత నాలుగు సంవత్సరాలుగా 2022 నుండి 2025 గాను వరుసగా బాల సాహిత్య లో విశేష కృషి చేసినందు లకు గాను మరియు బాల సాహిత్య లో అనేక కథలు, బాల గేయాలు బాల కవితలు వ్రాసి అనేక పుస్తకాలు ప్రచురించి వారి బాల సాహిత్యాన్ని ప్రతీ ఒక్కరికీ చేరి వేసినందుకు,ఈ క్రింది వారికి ఈ పురస్కారం అందజేయనున్నారు. బెహరా ఉమామహేశ్వరరావపార్వతీపురం,దార్ల బుజ్జీబాబు, గుంటూరు, అమరావది నీరజా, హైదరాబాద్,ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, హైదరాబాద్, వీటితోపాటు వివిధ రంగాల్లో సేవ చేసినందుకు గాను "సేవా శ్రీ " పురస్కారాలు ఈ సంవత్సరం విద్యారంగం బీ.అగ్నిహెూత్రుడు, విశ్రాంత ఉపాధ్యాయులు. వైద్యరంగం డా:జీరు నగేష్ రెడ్డి. కళా రంగం పల్ల పరిశినాయుడు, సంగీత రంగం జమ్మరాజు, సామాజిక రంగం కె కృష్ణమూర్తి కి ఇవ్వనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ డి.వి.జి. శంకరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంస్థ కమిషనర్ ముఖ్యఅతిథి గానూ ఏ శ్యాం ప్రసాద్, జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగానూ పాల్గొని ఈ కార్యక్రమం లో పురస్కార గ్రహీతలకు పురస్కార ప్రధానం చేయడం జరుగుతుంది, అనంతరం కవి సమ్మేళనం నిర్వహించి కవులు కు సత్కారం జరుగుతుంది అని మంచిపల్లి సేవా సంస్థ డెరైక్టర్ మంచిపల్లి పార్థసారథి,డా: మంచిపల్లి గోపీనాద్ లు తెలిపారు.

## విద్యుత్తు రంగ ప్రైవేటీకరణ ఆపాలి పర్మినెంట్ ఉద్యోగ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**బొబ్బిలి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:** విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 12 శనివారం ఉదయం 10 గంటలకు ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై సదస్సు నిర్వహణ పై కరపత్రాలు పంపిణీ చేస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా న్యాయమైన పిఆర్సి ఇవ్వాలి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు నాన్ రెగ్యులర్ ఉద్యోగ కార్మికులందరికీ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు 2022 నుండి పిఆర్సి బకాయి ఏరియర్స్ వెంటనే ఇవ్వాలి. షిఫ్ట్ ఆపరేటర్స్ మరియు వివిధ కేటగిరీలో పనిచేస్తున్న వారికి ఒకే వేతనం అమలు చేయాలన్నారు. ప్రతి సబ్ స్టేషన్ లో వాచ్ మెన్ ని నియమించాలి కొత్త పోస్టుల్లో ఖాళీ అయిన పోస్టుల్లో ఇప్పటికే పని చేస్తూ 5 భర్తీ చేయాలి, డ్యూటీలో ప్రమాదం జరిగిన వారందరికీ పూర్తి వైద్య సదుపాయం ఖర్చులు భరించాలి, కుటుంబాలను ఆదుకొని చర్యలు చేపట్టాలని కోరారు. మీటర్ రీడర్స్, స్టార్స్ లో పనిచేస్తున్న హమాలీలకు నెలవారి జీతాలు చెల్లించాలి, సంస్థల్లో విలీనం చేయాలి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ( రి.నెం.బి-1829) యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( రి.నెం. హెచ్-176) ఎపీఇపీడీసీఎల్ కమిటీలు నిర్వహిస్తున్న ఈ సదసకు కాంట్రాక్ట్, పర్మినెంట్ ఉద్యోగులందరూ హాజరు కావలసిందిగా కోరారు.

## ఉపాధి కార్యాలయాన్ని సందర్శించిన విజిలెన్స్ అధికారి



మెలియాపుట్టి . ఏప్రిల్ 10. మేజర్ న్యూస్....మెలియాపుట్టి మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయాన్ని జిల్లా విజిలెన్స్ అధికారి స్వరూప రాని గురువారం సందర్శించారు. గతంలో నిర్వహించిన సామాజిక తనిఖీల లో గుర్తించిన అభియోగాలకు సంబంధించి ఆమె వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె దస్త్రాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. తనిఖీల్లో గుర్తించిన రికవరీలో కట్టాలని అన్నారు. అనంతరం మెలియాపుట్టి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె దృష్టిలోకి అధికారులు తీసుకెళ్లారు. అయితే ఫ్రీ మార్కింగ్ ఇస్తూ పనులు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారి గుర్తించారు. పనులను చూసి సంతృప్తి చెందారు. ఇదేవిధంగా మండల వ్యాప్తంగా పనులు నిర్వహించే విధంగా చూడాలని ఎంపీడీవో, ఏపీవో కు సూచించారు. ఆమెతోపాటు ఎంపీడీవో నరసింహ ప్రసాద్,ఏపీఓ .రవి ,ఈసీ ఆదినారాయణ రెడ్డి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.